జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 5 సంచిక 79 | హైదరాబాద్, జనవరి 09 ఆదివారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

# ఎరుపెక్కుతున్న కారు..?

## సీపీఎం అగ్రనేతలతో కేసీఆర్ భేటీ

## రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ





హైదరాబాద్: కేరళ సీఎం పినరయి విజయన్, సీపీఎం అగ్రనేత సీతారాం ఏచూరిని సీఎం కేసీఆర్ ప్రగతిభవన్‌కు ఆహ్వానించారు. ప్రగతిభవన్‌లో విజయన్, ఏచూరికి కేసీఆర్ విందు ఇచ్చారు. శుక్రవారమే కేసీఆర్‌తో సీపీఎం నేతలు భేటీ కావాల్సి ఉంది. అనివార్య కారణాలతో భేటీ వాయిదా పడింది. అందువల్ల శనివారం కేసీఆర్‌తో భేటీ అయ్యారు. విందు అనంతరం సీపీఎం నేతలతో గంటన్నరపాటు కేసీఆర్ చర్చించినట్లు తెలుస్తోంది. ఈ భేటీపై రాజకీయవర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది. ఇద్దరు సీఎంలు జాతీయ రాజకీయాలపై చర్చించినట్లు సమాచారం. దేశంలో బీజేపీని ఎలా నిలువరించాలనే అంశంపైనే కేసీఆర్, కమ్యూనిస్టు పెద్దలు సమాలోచనలు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో బీజేపీ, టీఆర్ఎస్ మధ్య పెద్ద యుద్ధమే నడుస్తోంది. టీఆర్ఎస్‌తో ఢీ అంటే ఢీ అనే రీతిలో కమలం పార్టీ దూకుడు ప్రదర్శిస్తోంది. ఈ నేపథ్యంలోనే కాషాయదళాన్ని నిలువరించేందుకు కొత్త ఎత్తులు, పొత్తులతో కేసీఆర్ ముందుకు వెళ్లాలని భావిస్తున్నారు. అందులో భాగంగా కమ్యూనిస్టు పార్టీలకు స్నేహ హస్తం అందించేందుకు గులాబీ బాస్ రెడీగా ఉన్నట్లు తెలుస్తోంది. గతంలోనూ కమ్యూనిస్టులతో కలిసి టీఆర్ఎస్ పనిచేసింది. రాబోయే రోజుల్లో జాతీయ స్థాయిలో బీజేపీపై పోరాటానికి కమ్యూనిస్టు పార్టీలు తోడైతే తమకు అదనపు బలవుతుందని కేసీఆర్ ఆలోచనగా తెలుస్తోంది. ఇప్పటికే కేసీఆర్ ఫెడరల్ ఫ్రంట్ పేరుతో జాతీయ కూటమి ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్నారు. గతంలో వివిధ రాష్ట్రాలకు వెళ్లి సీఎం మమత బెనర్జీ, సీఎం స్టాలిన్‌ను కలిశారు. ఆ ప్రక్రియకు మధ్యలో బ్రేకులు పడింది. ఇప్పుడు మళ్లీ ఆ దిశగా కేసీఆర్ ప్రణాళికలు అమలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సీపీఎంకు కేసీఆర్ స్నేహహస్తం అందిస్తున్నారనే ప్రచారం ఊపందుకుంది.

# ఏపీలో త్వరలో మాక్ అసెంబ్లీ...

## కార్యాచరణ సిద్ధం చేస్తున్న బహుజన నాయకులు

## మాక్ అసెంబ్లీ కరపత్రం విడుదల చేసిన పార్స్

## కేంద్ర కన్వీనర్ కటికల శివ భాగ్యారావు

## మాక్ అసెంబ్లీలో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గూడూరి సీతామహాలక్ష్మీ





విజయవాడ(ప్రజాపాలన ప్రతినిధి) : సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆశయాలపట్ల అవగాహన కల్పించడానికి ఏపీలో మరోమారు మాక్ అసెంబ్లీ నిర్వహణకు రంగం సిద్ధమైంది. ఈ సందర్భంగా విజయవాడలోని స్నేహ టీవీ కార్యాలయంలో మాక్ అసెంబ్లీ కరపత్రంను PARS నేషనల్ కన్వీనర్ డాక్టర్ కె.శివ భాగ్యారావుబహుజన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఈ రాష్ట్రాన్ని రెండు కులాలు మాత్రమే పరిపాలిస్తున్నాయన్నారు. అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా బహుజన సమస్యలను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నారన్నారు. బహుజనుల సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక అధిపత్య కులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారని అన్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు ఫూలే పోరాట పటిమతో డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు పరిష్కరించుకుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాగుదామని అన్నారు. (మిగతా 2లో..)

# సంజయ్‌కి మోదీ ఫోన్



- 317జీవోపై మోదీ ఆరా
- కేసీఆర్‌పై పోరు కొనసాగించటానికి జాతీయ నాయకత్వం గ్రీన్ సిగ్నల్
- సంజయ్‌పై దాడి చేయడానికి గల కారణాలపై ఆరా
- గాయాలపాలైన కార్యకర్తలకు అండగా ఉందామని భరోసా
- మోదీని రాష్ట్రానికి రావాలని ఆహ్వానించిన సంజయ్

హైదరాబాద్: ప్రధాని మోదీ నుంచి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కి ఫోన్ వచ్చింది. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులను మోదీ అడిగి తెలుసు కున్నారు. ఈనెల రెండవ తేదీన జగ జాగరణ దీక్ష తదనంతరం జరిగిన పరిస్థితులను మోదీకి సంజయ్ వివరించారు. మోదీని రాష్ట్రానికి రావాలని సంజయ్ ఆహ్వానించారు. మీ ఆశీర్వాదంతో తెలంగాణలో పార్టీని అధికారంలోకి తీసుకొస్తామని మోదీకి సంజయ్ చెప్పారు. 317జీవోపై మోదీ ఆరా తీశారు. వ్యక్తిగతంగా సంజయ్‌పై దాడి చేయడానికి కారణాలు ఏంటని మోదీ ప్రశ్నించారు. దుబ్బాక, జీహెచ్ ఎంసీ, హుజూరాబాద్ ఎన్నికల విజయాలను మోడీ ప్రస్తావించాడు. సంజయ్ పోరాటాన్ని ప్రధాని మెచ్చుకున్నారు. ప్రజాసమస్యలపై ఎన్నిసార్లు జైలుకు వెళ్ళిన తప్పులేదన్నారు. ఎంపీ కార్యాలయంపై దాడిని మోదీ ఖండించారు. కార్యాలయంలోకి వచ్చి ఎలా దాడిచేస్తారని ఆరా తీశారు. సంజయ్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. (మిగతా 2లో..)

# దేశంలో కరోనా టెర్రర్..

## పార్లమెంట్‌లో 350 మందికి పాజిటివ్



ఢిల్లీ : భారత్ పార్లమెంట్‌లో కరోనా కలకలం రేపింది. దేశవ్యాప్తంగా టెర్రర్ క్రియేట్ చేస్తోన్న వేళ పార్లమెంట్‌లో కూడా కరోనా కలకలం రేపింది. రెండ్రోజులుగా పార్లమెంటు సిబ్బందికి నిర్వహిస్తున్న కరోనా పరీక్షల్లో 350 మందికిపైగా కరోనా పాజిటివ్? అని నిర్ధారణ అయ్యింది. వైరస్? బారిన పడినవారు హోం క్వారంటైన్?లో ఉంటారని అధికారులు వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ వ్యాప్తి శరవేగంగా పెరుగుతోంది. ఈ నేపథ్యంలో కీలక సూచనలు చేసింది. కరోనా ఆంక్షలను క్షేత్రస్థాయిలో కఠినంగా అమలు చేయాలని స్పష్టం చేసింది. (మిగతా 2లో..)

# సూపర్‌స్టార్ మహేష్ బాబు సోదరుడు కన్నుమూత..!




హైదరాబాద్: టాలీవుడ్ ప్రిన్స్ మహేష్‌బాబు ఇంట్లో విషాదం నెలకొంది. ఆయన సోదరుడు రమేష్ బాబు(56) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోన్న రమేష్ బాబు, నేడు తుదిశ్వాస విడిచారు. కాలేయ వ్యాధితో ఇబ్బందులు పడుతోన్న ఆయన, శనివారం రాత్రి తీవ్ర అస్వస్థతకు గువ్వడంతో.. కుటుంబ సభ్యులు గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. అప్పటికే రమేష్ బాబు మరణించినట్టు డాక్టర్లు తెలిపారు. ఈ న్యూస్ తెలియడంతో సూపర్‌స్టార్ కృష్ణ, (మిగతా 2లో..)

# భట్టి విక్రమార్క పాదయాత్రకు బ్రేక్



ఖమ్మం: సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క తలపెట్టిన మహాపాదయాత్రకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో వాయిదా వేశారు. ఖమ్మం జిల్లా మదిర నియోజకవర్గంలో ఆదివారం నుంచి పాదయాత్ర నిర్వహించాలని నిర్ణయించారు. ముదిగొండ మండలం యడవల్లిలో పాదయాత్ర ప్రారంభించాలని భావించారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని, తామరపురుగుతో నష్టపోయిన మిర్చిరైతులను ఆదుకోవాలని, పెరిగిన నిత్యావసర ధరలు తగ్గించాలని, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయాలనే డిమాండ్లతో భట్టి విక్రమార్క ఈ పాదయాత్రను తలపెట్టారు. ఇందుకు పోలీసుల అనుమతి కోసం దరఖాస్తు చేశారు. అయితే కొవిడ్ ఆంక్షల నేపథ్యంలో పోలీసులు మహాపాదయాత్రకు అనుమతి నిరాకరించారు. దీంతో భట్టి విక్రమార్క తన పాదయాత్రను తాత్కాలికంగా వాయిదా వేసుకున్నారు. కొవిడ్ ఆంక్షలు తొలిగిన తర్వాత తిరిగి పాదయాత్ర చేపడతారని కాంగ్రెస్ నేతలు తెలిపారు.

# సంక్రాంతి వరకూ రైతుబంధు సంబురాలు: నిరంజన్ రెడ్డి



హైదరాబాద్: తెలంగాణలో జరుగుతున్న రైతు బంధు సంబురాలను సంక్రాంతి వరకు పొడిగిస్తున్నట్టు వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా పొలాల్లో రైతులు, పాఠశాలలలో విద్యార్థులతో రైతుబంధు సంబరాలు జరుగుతున్నాయి. శనివారం నుండి పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ప్రారంభమయ్యాయి. విద్యార్థుల వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీల్లో తెలంగాణ వ్యవసాయ ముఖచిత్రం ఆవిష్కృతం అయిందని మంత్రి తెలిపారు. సమైఖ్య పాలనలో రైతుల కష్టాలు, కేసీఆర్ పాలనలో వచ్చిన మార్పును కళ్లకు కట్టినట్లు విద్యార్థులు వెల్లడించారని ఆయన తెలిపారు. గ్రామాల్లో సంక్రాంతి పండుగ వరకు రైతుబంధు సంబరాలు కొనసాగిస్తున్నట్టు ఆయన వెల్లడించారు. ఈ నెల 10వ తేదీ వరకు అనుకున్న సంబరాలు సంక్రాంతి వరకు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ జరుపుకోవాలని రైతు సోదరులకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రకటించిన కొవిడ్ నిబంధనల మేరకు ర్యాలీలకు, ఊరేగింపు అనుమతి లేని నేపథ్యంలో ఎక్కడికక్కడ నిబంధనల మేరకు జరుపుకోవాలని సూచించారు.

PAY BACK TO SOCIETY
SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

INVESTORS AMONGST MEMBERS
SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com



## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఎంపీపీ కుర్పేష్

ఇబ్రహీంపట్నం జనవరి 8ప్రజాపాలనప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండల పరిధిలో దండుమైలారం గ్రామములో రైతు బంధు సంబరాల్లో పాల్గొన్న ఎంపీపీ కృపేష్. చైర్మన్ వెంకట్ రెడ్డి, మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో రైతులకు బాసటగా సీఎం కేసీఆర్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని దేశంలోనే గుర్తింపు చేసే విధంగా గా తీసుకెళ్లారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దండుమైలారం సర్పంచ్ రవణమని మల్లేశ్వరి, రైతుబంధు నాయకులు మొద్దు అంజి రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు చిలుక బుగ్గరములు డైరెక్టర్లు ఇంచార్జి సీఈఓ ధనరాజ్ అగ్రికల్చర్ ఎ ఓ ప్రసాద్ ఏఈవో రఘు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో త్వరలో మాక్ అసెంబ్లీ...







(మొదటి పేజీ తరువాయి)

సమసమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది బహుజనులు సభ్యులుగా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలమని డాక్టర్ కె.శివ భాగ్యారావుబహుజన్ అన్నారు. మాక్ అసెంబ్లీ మంత్రుల సమావేశం నందు ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వర్తించుటకు గూడూరు. సీతామహాలక్ష్మిని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. జనవరి 26 న మాక్ అసెంబ్లీ లో మంత్రులు తమశాఖల బిల్లులను ప్రవేశపెట్టి,మెరుగైన సమాజ సాధనకు అందరూ సమిష్టిగా కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో PARS ఏపీ స్టేట్ ఇంచార్జ్,CWC మెంబర్ గూడూరు సీతామహాలక్ష్మీ , స్నేహాటీవీ ఎండీ కటికల క్రాంతి కుమార్, PARS సీడబ్ల్యూసీ మెంబర్ డాక్టర్ పి.పరమశివన్,ఏపీ PARS వైస్ ప్రెసిడెంట్ నమ్మి అప్పారావు, బాపట్ల అంబేడ్కర్ టీవీ కంటెంట్ ఓనర్ గురజాల శ్రీనివాన్, పొన్నూరు ఫార్మర్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ టి.ప్రతాప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజనులను ఏకం చేయడమే లక్ష్యం



ఇబ్రహీంపట్నం జనవరి తేది 8 ప్రజాపాలన ప్రతినిధి, :శనివారం రోజు తుర్కయంజాల్ మున్సిపాలిటీ బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు శ్రీ వద్ద గల బాబు మాట్లాడుతూ. తీసుకొని ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మళ్లీ రాబోయే ఎలక్షన్లలో ఇబ్రహీంపట్నంలో బిఎస్పి జెండా ఎగురవేయాలని పనిచేయాలని ప్రతి ఒక్కరూ ఉద్యమానికి నిలువుటద్దంలా ఉండాలని ప్రజా ఉద్యమాల్లో ఆర్ఎస్ ప్రవీణ్ చేస్తున్న ఉద్యమాల్లో ఉద్యమించాలని బాబు రేపు రాబోయే రోజుల్లో బహుజనుల రాజ్యం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన సూచించారు. వారి ఆధ్వర్యంలో కమ్మగూడ గ్రామపంచాయతీ మాజీ వార్డు మెంబర్ సాతి లక్ష్మీపతి మఱియు తొర్రర్ గ్రామమం నుండి ఉప్పర సంజీవ ముదిరాజ్ ఈ రోజు బహుజన సమాజ్ పార్టీ లో చేరడం జరిగింది వారిరువురికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## దేశంలో కరోనా టెర్రర్..

(మొదటి పేజీ తరువాయి)

ఒమిక్రాన్ అంత ప్రమాదకరమైనది కాదని నిపుణులు చెబుతున్నా, అప్రమత్తత అవసరమని స్పష్టం చేసింది. కరోనా వ్యాప్తిచెందకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎక్కడికక్కడ కఠిన నిబంధనలను అమలు చేయాలని స్పష్టం చేసింది . మాస్కులు ధరించడం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం, వెంటిలేషన్?, భౌతికదూరం వంటి రూల్స్?ను కచ్చితంగా పాటించాల్సిందే అని తేల్చిచెప్పింది ప్రపంచ ఆరోగ్య సంస్థ. అన్ని కొవిడ్ కేసులు ఒమిక్రాన్ కేసులు కాదని, అందులో డెల్టా వేరియంట్ కూడా ఉంటుందని హెచ్చరించింది. అటు ఫిబ్రవరి నాటికి భారత్?లో కొవిడ్ థర్డ్ వేవ్ తీవ్ర స్థాయికి చేరుతుందని అంచనా వేస్తున్నారు అమెరికా వైద్య నిపుణులు. రోజుకు ఐదు లక్షల కేసులు వచ్చే అవకాశం ఉందని లెక్కగట్టారు. డెల్టాతో పోలిస్తే ఈ వేరియంట్ ప్రభావం తక్కువగానే ఉంటుందని, తీవ్రమైన వ్యాధి నుంచి వ్యాక్సినేషన్ కాపాడుతుందని అంటున్నారు నిపుణులు. ఢిల్లీ, ముంబై, కలకత్తా వంటి మెంట్రో నగరాల్లోనూ కొవిడ్ విజృంభిస్తోంది. దీంతో కేంద్రం రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. కరోనా నిబంధనలు కచ్చితంగా పాటించేలా చర్యలు చేపట్టాలని ఆదేశిస్తోంది కేంద్ర ప్రభుత్వం. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి, జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు వైద్యులు.

## రామయ్య భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు

### ఈవో శివాజీకి పట్టాదారు పుస్తకాలు అందజేస్తున్న షేక్ లతీఫ్‌పాషా

భద్రాచలం, జనవరి 8: భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానానికి చెందిన రామయ్య భూములకు పట్టాదారు ఈ-పాసు పుస్తకాలను ఏపీలోని కృష్ణా జిల్లా కోడూరు మండల తహసీల్దార్ షేక్ లతీఫ్ పాషా రూపొందించి దేవస్థానం బి.శివాజీకి అందజేశారు. శనివారం రాత్రి భద్రాచలం వచ్చిన కోడూరు మండల తహసీల్దార్ మండపాకలో రామయ్యకు ఉన్న భూమి సర్వే నెంబరు 14/3, 14/4, 156/1, 157/1, 55/13బి లో గల 8.08 ఎకరాలకు సంబంధించిన భూమికి ఈ పాసు బుక్‌ను అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవోతో పాటు ఏఈవో భవానీ రామకృష్ణరావు, పర్యవేక్షకులు నిరంజన్ కుమార్ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సూపర్‌స్టార్ మహేష్ బాబు సోదరుడు కన్నుమూత..!

(మొదటి పేజీ తరువాయి)

మహేష్ బాబు ఫ్యాన్స్ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.సూపర్‌స్టార్ కృష్ణ తనయుడు రమేష్ బాబు చిన్ననాటి నుంచే సినీ కెరీర్‌ను ప్రారంభించారు. చైల్డ్ ఆర్టిస్ట్‌గా చాలా సినిమాల్లో కనిపించారు. మనుషులు చేసిన దొంగలు, పాలు నీళ్లు, నీడ వంటి చిత్రాల్లో ఆయన చైల్డ్ ఆర్టిస్ట్‌గా కనిపించారు. హీరోగా 'సామ్రాట్' మూవీతో తెలుగు ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చారు. కానీ, హీరోగా పెద్దగా ఆకట్టుకోలేకపోయారు.సూపర్ స్టార్ కృష్ణతో కలిసి రమేష్ బాబు చాలా సినిమాల్లో నటించారు. ప్రిన్స్ మహేష్ బాబు, కృష్ణతో కలిసి కూడా ఆ?యన నటించారు. హీరోగా ఆకట్టుకోకపోయినా నిర్మాతగా మహేష్ బాబు మూవీస్‌తో విజయాలు సాధించారు. అర్జున్, అతిథి వంటి సినిమాలకు నిర్మాత వ్యవహించారు. అలాగే మహేష్ నటించిన దూకుడు సినిమాకు సమర్పకుడిగాను వ్యవహరించారు.

## సంజయ్‌కి మోదీ ఫోన్

(మొదటి పేజీ తరువాయి)

గాయాలపాలైన కార్యకర్తలకు అండగా ఉందామని భరోసా ఇచ్చారు. ప్రజాస్వామ్యయుతంగా పోరాటం చేయాలని, మీకు అన్ని విధాలా అండగా ఉంటామని మోడీ హామీ ఇచ్చారు.ఇప్పటికే సంజయ్‌ని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా పరామర్శించారు. అలాగే పలువురు కేంద్ర మంత్రులు, జాతీయ నేతలు, చత్తీస్‌గడ్ మాజీ ముఖ్యమంత్రి రమణ్ సింగ్, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రాష్ట్రానికి వచ్చి సంజయ్‌ని పరామర్శించారు. సంజయ్‌కి జాతీయ నాయకత్వం పూర్తి మద్దతుగా నిలిచింది. కేసీఆర్‌పై పోరు కొనసాగిం చటానికి జాతీయ నాయకత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవములు

భద్రాచలం టౌన్ ప్రజాపాలన ప్రతినిధి : భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవములు సందర్భంగా 12 -01-2022 న శ్రీ స్వామివారి తెప్పోత్సవం మరియు 13-01-2022 ఉత్తరద్వార దర్శనం భక్తులకు దర్శనం నిలుపుదల చేయడం జరిగినది నిలుపుదల చేయడం జరిగిందని ఈవో ఒక ప్రకటనలో తెలియజేశారు శాస్త్రోక్తంగా కేవలం కొద్ది మంది వేద పండితులు అర్చకులు మరియు సిబ్బంది సమక్షంలో అంతరంగికంగా మాత్రమే నిర్వహించబడునని తెలిపారు

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మనోహర్ రెడ్డికి సన్మానం: చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం జనవరి 8 ప్రజా పాలన ప్రతినిధి :రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ పరిధిలో లక్నో ఉత్తరప్రదేశ్లో సహకార భారతి 7వ జాతీయ సదస్సులొ భాగంగా డిసెంబర్ లొ 17.18.19.తేదీలలో సదస్సు నిర్వహించారు భారత దేశంలోని అన్ని రాష్ట్రల నుండి దాదాపు 3000 వేలకు పైగా సహకార భారతి ప్రతినిధులు హాజరయ్యారు అటి సదస్సులో సహకార శాఖ మంత్రి కేంద్ర హొూమ్ సహకార శాఖ మంత్రి అమిత్ షా గారు అమిత్ షా మరియు ముఖ్యమంత్రి యోగి ఆదిత్య న నార్త్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది డిసెంబర్ 18.వ తేదీన విజయవంతమైన హాల్ ఇండియాలో కొన్ని రాష్ట్రాల నుండి ఆరు వివిధ రకాల సహకార సంఘాల ను ఎంపిక చేయడం జరిగింది అందులో ఈ క్రింది సంఘాలు గుర్తింపబడి ఉన్నాయి ఉప్పుగూడ ప్రాథమిక వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం1( లిమిటెడ్ పీఏ సీఎస్ తెలంగాణలో 2.ఊర లుంగలు లేబర్ కాంట్రాక్ట కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ యూఎన్ సీసీ కేరళ 3అమూల్ ఒక భారతీయ పాల సహకార సంఘం గుజరాత్ ఏ ఎం యుల్ 4.ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కోఆపరేటివ్ లిమిటెడ్ న్యూఢిల్లీ. 5.మహిళా స్వయం స్వాహకార బృందం మణిపూర్ ఎస్ హెచ్ జె.6.బ్యాంకర్ కోఆపరేటివ్ సొసైటీ ఉత్తరప్రదేశ్.బ్యాంకర్ స్కోప్.తెలంగాణ రాష్ట్రం నుండి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఉప్పరగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ యొక్క విజయగాధను.సక్సెస్ స్టోరీని 18.12.2021. రోజు నా సంఘం విజయగాధను 10.ని .పాటు తెలియజేయడం జరిగింది .అఖిల భారత సహకార భారతి.అధ్యక్షులు.భూనాథ్. ఠాగూర్ తెలంగాణకు.వచ్చి మీ సంఘాన్ని సందర్శిస్తానని హామీ ఇచ్చారు అందులో.భాగం గానే.శుక్రవారం రోజున తేదీ 07.01.2022. సమయం సాయంత్రం ఏడున్నర గంటలకు.అఖిల భారత సహకార బ్యాంక్ అధ్యక్షుడ బోనతు ఠాగూర్ మా సంఘాన్ని సందర్శించారు వారు దేశంలోనే అభివృద్ధి చెందుతుందని ఎంపికైనందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు వారితో పాటు హైదరాబాద్ జిల్ల కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుబి మనోహర్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా సహకార బ్యాంక్ ఉపాధ్యక్షులు కొత్త కురుమ సత్తయ్య, జాల పిఏసిఎస్ చైర్మన్ పుల్లారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ రాజ శేఖర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ రాజేందర్రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ బి వెంకట రెడ్డి, సార్ వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన సొసైటీ వైస్ చైర్మన్ క్యామ శంకరయ్య ఈ సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో ఏదుల్ల పాండురంగారెడ్డి, కార్ఇంగా విశాల్ శ్రీనివాస్ రెడ్డి, వక్క్య సీతయ్య, బొమ్మ కంటి అశోక్,మేడి పెల్లి పుల్లయ్య, సుబ్బు రి జంగయ్య, కంబాలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, పో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గుర్రం సుధాకర్ రెడ్డి, నల్లోల్ల పోచమ్మ, రైతుబంధు అధ్యక్షుడు మొద్దు అంజిరెడ్డి, రైతులు ఏదుల కృష్ణారెడ్డి, భాగంగా పి ఎస్ సి ఎస్ సి ఓ లు వివిధ బ్యాంక్ కార్య దర్శి లు ఈశ్వరయ్య, ఈశ్వరప్ప, జంగయ్య, రామ్ రెడ్డి, మనోహర్ రెడ్డి, వేణు, లక్ష్మయ్య, ధనరాజు, శంకరయ్య శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



మాక్ అసెంబ్లీ కి అటెండ్ అయ్యే వారందరికీ ఈ దిగువ తెలిపిన వాటిని ఒక బ్యాగ్ లో పెట్టి ఇంచార్జ్ కు ముందుగానేఇవ్వబడును

1. ఐడి కార్డ్
2 కాన్స్టిట్యూషన్ బుక్
3 కండువా
4 డైరీ ,Sneha group & PARS సిలబస్ బస్ తో కూడిన Diary(For winning d elections)
6 పెన్
7 మెటీరియల్
8 ప్రింటెడ్ బ్యాగ్
9.RTI act book
10 Towel with emblem
11.Tea coupons 2
11 Launch coupon
12Dinner coupon..

P A R S CWC Member Dr.Paramasivan గారు మాక్ అసెంబ్లీ నిర్వహణకు 25000/ లను డొనేట్ చేయుట... విజయవాడలో జనవరి 26 జరుగు మాక్ అసెంబ్లీ సమావేశాలు నిర్వహణకు నావంతుగా ?25000/ లను డొనేట్ చేస్తున్నట్లు పరమశివన్ గారు ప్రకటించారు. అందరిభాగస్వామ్యంతో,సహకారంతో మాక్సెంబ్లీని జయప్రదం చేయాలని కోరినారు.

# కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం మొదటి విజయం



మేడిపల్లి, జనవరి 8 (ప్రజాపాలన ప్రతినిధి) : కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ద్వారా సత్వర న్యాయం లభించిందని, తాను కొన్న వస్తువుకు భరోసా కల్పించి, సంవత్సరం పరిధి వరకు వారంటీని అందజేశారని వినియోగదారుడు మహేష్ సంతోషం వ్యక్తం చేశారు. న్యాయం జరిగినందుకు ఫోరంకు కృతజ్ఞతలు తెలిపారు. బోడుప్పల్ ప్రాంతానికి చెందిన మహేష్ గత నవంబర్ నెలలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బజాజ్ ఎలక్ట్రానిక్స్ లో ఫ్రిడ్జ్ కొన్నాడు. వస్తువులో నాణ్యత లేకపోవడం కంపెనీకి సంబంధించిన కస్టమర్ కేర్ కి సంప్రదించినప్పటికి ఎటువంటి పరిష్కారం లభించలేదని, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకుడు పుట్టా లక్ష్మన్ను సంప్రదించగా ఆయన సూచన మేరకు కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం సభ్యులను సంప్రదించాడు. సభ్యులు సత్వరమే స్పందించి షాపు నిర్వాహకులతో మాట్లాడి న్యాయం చేసినందుకు ఫోరమ్ కు వినియోగదారుడు కృతజ్ఞతలు తెలిపారు. కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎం. రవి కుమార్ ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎర్ర ఐలేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి వంగ మహేందర్, మేడిపల్లి మండల అధ్యక్షులు శ్రీనివాస్ పర్రెపాటి, ప్రధాన కార్యదర్శి పంగ ప్రణయ్ కుమార్ పాల్గొని వినియోగదారునికి సత్వర న్యాయం చేయాలనే ఉద్దేశంతో బజాజ్ ఎలక్ట్రానిక్స్ యాజమాన్యంతో సంప్రదింపులు జరిపడంతో వినియోగదారునికి న్యాయం జరిగి సమస్య పరిష్కారం అయిందని అన్నారు. వినియోగదారుని అనేక ఇబ్బందులు పెట్టితే కంపెనీ వాళ్లు కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం సభ్యులు రంగప్రవేశం చేయడంతో వెంటనే కంపెనీ యాజమాన్యం, టెక్నికల్ డిపార్ట్ మెంట్ కు సంబంధించిన వారు స్పందించి వినియోగదారునికి న్యాయం చేయడంతో తమ కృషి ఫలించిందని సిఆర్పిఎఫ్ సభ్యులు తెలిపారు. వినియోగదారులు తమ యొక్క చట్టాలను, వస్తువులపై తమకు హక్కులపై అవగాహన కల్పించుకోవాలని అన్నారు. వినియోగదారుని శ్రేయస్సుకోసం ఎల్లప్పుడు సిఆర్పిఎఫ్ అండగా ఉంటుందని ఎటువంటి మోసాలకు గురైన తమను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలా గౌడ్, కార్యదర్శి జహీదా బేగం, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏం మల్లేశం, జాయింట్ సెక్రటరీ ఎంఅంజయ్య పాల్గొన్నారు.

## మానసిక వికలాంగులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ

బోనకల్, జనవరి 8 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన బోయినపల్లి రామకృష్ణ-మాధవి దంపతుల కుమార్తె ప్రియాంక జన్మదిన వేడుక సందర్భంగా స్థానిక శాంతి నిలయం లో మానసిక వికలాంగులకు దుప్పట్లు, పండ్లు శనివారం పంపిణీ చేశారు. ముందుగా ఖమ్మం లోని అన్నం సేవాసమితి ఆశ్రమంలో వృద్ధులకు, అనాధలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పుట్టిన రోజు వేడుకలను ఆశ్రమంలోనే జరుపుతున్నామన్నారు.

## చెన్నారంలో ఘనంగా రైతుబంధు ఉత్సవాలు



పాలేరు జనవరి 8 ప్రజాపాలన ప్రతినిధి :ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామంలో ఈరోజు రైతుబంధు ఉత్సవాల్లో భాగంగా శాఖమూరి సతీష్, మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కె సి ఆర్ తెలంగాణ రైతుల పట్ల చూపిస్తున్న విశ్వాసానికి తెలంగాణ రైతన్నలు మొత్తం దేవుదుగా భావించాలని నేలకొండపల్లి మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు శాఖమూరి సతీష్, అన్నారు ఈరోజు చెన్నారం గ్రామంలో రైతుబంధు సంబరాల్లో భాగంగా పుసులూరి భాస్కరరావు చేలో నిర్మించిన కళ్ళం లో ఏర్పాటుచేసిన రైతుబంధు వారోత్సవాలను పలువురు మహిళలలు ముగ్గులుతో అందరిని ఆకర్షించాయి ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్య, ఎం ఏ ఓ నారాయణరావు, ఏవో లు చెన్నారం గ్రామం రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కోదాటి శ్రీనివాస రావు, రైతులు చాగంటి మధుసూదన్ రావు చింత నిప్పు సైదులు, పుసులూరి భాస్కరరావు, నల్లమల వెంకటేశ్వరరావు, కిలారు వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు

## కత్తి మీద సాము లాంటిది జర్నలిజం: ఎర్ర ఐలేష్ యాదవ్



మేడిపల్లి, జనవరి 8 (ప్రజాపాలన ప్రతినిధి) జర్నలిజం కత్తి మీద సాము లాంటిది. విలువలు, అంకితభావం తో పని చేసే జర్నలిస్టులకు తామెప్పుడూ అండగా ఉంటామని కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎర్ర ఐలేష్ యాదవ్ పేర్కొన్నారు. మేడిపల్లి జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎం రవి కుమార్, సలహాదారులు చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ పర్రెపాటి, సంయుక్త కార్యదర్శి గిరి, కోశాధికారి పంగ ప్రణయ్, వసీం, శ్రీధర్, మణి, శ్రీకాంత్ ఇతర సభ్యులను ఫోరమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంగ మహేందర్ తో కలిసి ఘనంగా సన్మానించారు. మేడిపల్లి మండలం అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించి, తమ కలంతో అవినీతిపరుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన ఉద్దండులు, అనుభవజ్ఞులు అందరు ఏకమై మేడిపల్లి జర్నలిస్టు అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. వినియోగదారులకు న్యాయం చేయడంలో తాము ఎంతో కృషి చేస్తున్నామని, అదేవిధంగా సమాచారం సేకరించడంతో పాటు సమాజాన్ని తీర్చిదిద్దడంలో జర్నలిస్టులు కీలకం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం కార్యనిర్వాహక కార్యదర్శి బాలా గౌడ్, కార్యదర్శి జహీదా బేగం, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏం. మల్లేశం, జాయింట్ సెక్రెటరీ ఎం. అంజయ్య తదితరులు పాల్గొని మేడిపల్లి జర్నలిస్ట్ అసోసియేషన్ జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు.

## కందాల ఉపేందర్ రెడ్డి, త్వరగా కోలుకోవాలని ఆయన అభిమానులు దేవాలయాల్లో అభిమానుల పూజలు



పాలేరు జనవరి 8 ప్రజాపాలన ప్రతినిధి :పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కి కరోనా రావడం తో ఆయన అభిమానులు త్వరగా కోలుకోవాలని నియోజకవర్గ వ్యాప్తంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ ఆధ్వర్యంలో చిన్న తిరుపతి గా పిలువబడే జీళ్ళచెరువు వెంకటేశ్వర స్వామి ఆలయంలోకందాళ ఉపేందర్ రెడ్డి త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు కూసుమంచి మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, స్థానిక సర్పంచ్ కొండ సత్యం, ఎంపీటీసీ ఉమా –శ్రీనివాస్, గుడి చైర్మన్ బొడ్డు నరేందర్ ఎంపీటీసీ జార్పుల బాలాజీనాయక్, కో ఆప్షన్ షేక్ అల్లీ,సర్పంచ్ పద్మ రెడ్డి , భానోత్ కిషన్ నాయక్ రాయబారపు రమేష్, కందుల వెంకట్ నారాయణ గోపి కిరణ్ రెడ్డి, యాదగిరి , వడ్త్యా రామ్మూర్తి, నెల్లూరి వీరభద్రం , జహంగీర్ యూత్ ప్రెసిడెంట్ తంగెళ్ల బుచ్చిబాబు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వడ్త్యా కోటి జాదవ్ ఆత్మ కమిటీ డైరెక్టర్ వాకా సుధారాణి, సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్త్యా బాలకృష్ణ,ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజల కోసం పరితపించే ఆలోచించే ఆయనకు కరోనా రావడం బాధాకరం అన్నారు.త్వరలోనే ఉపేందర్ రెడ్డి గారు కొలుకొని మళ్లీ ప్రజల్లోకి వస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల తొమ్మిది న కందాళ ఉపేందర్ రెడ్డి గారి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన అభిమానులు రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నారని శేఖర్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదు కార్యక్రమం పాల్గొన్న జిల్లా ఇన్చార్జ్ రాపోలు జయప్రకాష్



బోనకల్,జనవరి 08 ప్రజా పాలన ప్రతినిధి: బోనకల్ మండల కేంద్రంలోని శుక్రవారం మండల వ్యాప్తంగా జరుగుతున్న డిజిటల్ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం పై ఖమ్మం జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమ ఇన్చార్జ్ రాపోలు జయప్రకాష్ పాల్గొని పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జయ ప్రకాష్ మాట్లాడుతూ పార్టీ సభ్యత్వ కార్యక్రమంను వేగవంతం చేయాలని,సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి పార్టీ రెండు లక్షల రూపాయల బీమా సౌకర్యం కల్పిస్తుందని,గ్రామాల్లో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉపయోగించుకునేలా తెలియజేయాలని వివిధ బూత్ కోఆర్డినేటర్ లకు సూచన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు,మండల కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు పర్యవేక్షకులు కర్నాటి రామకోటేశ్వరరావు,మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ యామాల రవికుమార్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా భద్రు నాయక్, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు మారుపల్లి ప్రేమ్ కుమార్, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ డి.వెలాద్రి,జెట్టెం పుల్లయ్య,వివిధగ్రామాలబూత్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## ఎల్ హెచ్ పి ఎస్ నిర్మాణ దిశగా కార్యకర్తలు పని చేయాలి: రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్



బోనకల్, జనవరి 8 ప్రజా పాలన ప్రతినిధి: బోనకల్ మండల కేంద్రంలో నంగారా బెరి లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ధర్మసోత్ దశరథ్ నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ పాల్గొని మధిర నియోజవర్గ మహిళా అధ్యక్షురాలిగా బానోత్ త్రివేణి బాయ్ ను, మండల అధ్యక్షులుగా బానోత్ మురళి నాయక్, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్ నాయక్, మండల ఉపాధ్యక్షులుగా భూక్యా రమేష్ నాయక్, మండల జాయింట్ కార్యదర్శి గా భూక్య ఉదయ్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ సందర్భంగా రాజేష్ నాయక్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో తండా తండా కు ఎల్ హెచ్ పి ఎస్ నిర్మాణ దిశగా కార్యకర్తలు కమిటీ నిర్మాణం చేయాలని,ఈనెల31న చలో భద్రాద్రి కొత్తగూడెం ధర్నా ర్యాలికి గిరిజన ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలని వారు అన్నారు. అనంతరం మైదాన ప్రాంత గిరిజనుల కోసం ప్రతి జిల్లా కేంద్రంలో ఐ టి డి ఎ లను ఏర్పాటు చేయాలని, జి వోఎన్ ఓ 3నీ కొనసాగించాలని,,గిరిజనులు సాగుచేసుకుంటున్న పోడు లావణ్య భూములకు పట్టాలు ఇవ్వాలని, ఏజెన్సీ ప్రాంతంలో జోనల్ వ్యవస్థకు సంబంధించి తెచ్చినా జీవో 317 ను రద్దు చేయాలని, రిజర్వేషన్లను జీరో చేస్తున్నా ప్రైవేటీకరణ చట్టాన్ని రద్దు చేయాలని, ఎస్ టి లకు గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మురళి నాయక్. వేణుగోపాల్ నాయక్. రమేష్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర మరియు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వనమా రాఘవకు చిప్ప కూడు తినిపిస్తున్న రామకృష్ణ కుటుంబం

### పాల్వంచ ఏ ఎస్ పి రోహిత్ రాజ్ ఐపీఎస్ కు కృతజ్ఞతలు తెలుపుతున్న పాల్వంచ పట్టణ ప్రజలు ప్రజా సంఘాలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ ప్రజా పాలన ప్రతినిధి 08 జనవరి ఈ నెల ది 03 జనవరి జరిగిన రామకృష్ణ కుటుంబం ఆత్మహత్య తాను రాసిన సూసైడ్ నోట్ సెల్ఫీ వీడియో రికార్డ్ ద్వారా తెలిపిన సమాచారం మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఒక్కసారిగా ఉలిక్కి పడేలా చేసిన సీనియర్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు తనయుడు వనమ రాఘవేంద్రరావు ను తనకు సహకరించిన మండిగ.సూర్యవతి. కొమ్మి శెట్టి. లోవ మాధవి. ముక్తేవి. గిరీష్ చావా. శ్రీనివాస్ రమాకాంత్ .లను అరెస్ట్ చేసి రిమాండ్ కుతరలించారు ఈ. టీమ్ లో ఒక నింధితుడు.కొమ్ము. మురళి కృష్ణ.పరారీలో ఉన్నాడు. ఈ వ్యక్తుల పై కూడా కేసు నమోదు చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ఏఎస్పీ రోహిత్ రాజ్ ఐ పి ఎస్. భద్రాచలం సబ్ జైలుకు తరలించారు మరికొన్ని వామపక్ష పార్టీలు వనమా వెంకటేశ్వరరావు ని తన శాసనసభ్యుని పదవికి రాజీనామా చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ హెచ్చరికలు జారీ చేశారు ఈ తెలంగాణ రాష్ట్రంలో ఇటువంటి తండ్రి ఎమ్మెల్యే కొడుకులు రౌడీషీటర్లు ఎమ్మెల్యేలుగా ఉంటే రాష్ట్రం అగమ్యగోచరంగా మారుతుందని కొత్తగూడెం నియోజకవర్గంలోని ప్రజలు ప్రజా సంఘాలు వాపోతున్నారు అలానే మృతుని కుటుంబానికి సంఘీభావం తెలిపినారు

## బోనకల్ రైతు వేదిక నందు రైతు బంధు సంబరాలు




బోనకల్, జనవరి 8 ప్రజా పాలన ప్రతినిధి: రైతుబంధు పథకం ద్వారా 2018 సంవత్సరం నుంచి 2020 వరకు రైతుల ఖాతాల్లో 50 వేల కోట్లు జమ అయిన సందర్భంగా రైతు బంధు సంబరాలు బోనకల్ మండల కేంద్రంలో రైతు వేదిక నందు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా బోనకల్, చిన్నబీరవల్లి, ముష్టికుంట్ల,రావినూతల, కలకోట, లక్మిపురం క్లస్టర్లలో ఉత్తమ రైతులను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమములో వ్యవసాయ అధికారి శరత్ బాబు, మండల రైతు బంధు ఆధ్యక్షులు వేమూరి ప్రసాద్, బోనకల్ సర్పంచ్ భూక్య సైదా నాయక్, రావినూతల సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్,బోనకల్ ఎంపిటిసి గుగులోతు రమేష్ ,వ్యవసాయ విస్తరణ అధికారులు ఎర్రగుంట సాధన, నాగినేని నాగసాయి,గుగులోతు గోపి, మురికిపుడి తేజ , గ్రామ రైతు బంధు సమితి సభ్యులు మరియు మండల రైతు బంధు సమితి సభ్యులు పాల్గొన్నారు.

## మధిర మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీల సమీక్ష సమావేశం ముఖ్య అతిధి రాపోలు జయప్రకాష్



మధిర జనవరి 8 ప్రజాప్లాలన ప్రతినిధి : మధిర మున్సిపాలిటీ పరిధిలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇన్చార్జ్ లిరాపోలు జయప్రకాష్ ఆధ్వర్యంలో బూత్ కమిటీ సభ్యులకు సమీక్ష సమావేశం నిర్వహించడమైనది ఈ సందర్భంగా లిరాపోలు జయప్రకాష్లి మాట్లాడుతూ తెలంగాణ పిసిసి అధ్యక్షుడు లియనుముల రేవంత్ రెడ్డిలి మరియు తెలంగాణ సీఎల్పీ లీడర్ లిమల్లు భట్టి విక్రమార్కలి వీరిద్దరి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ చురుకుగా దూసుకు వెళుతుందని అందుకు నిదర్శనమే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు అనుకున్నదానికంటే ఎక్కువగా ప్రజలు వచ్చి చేరుతున్నారని రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీతో అధికారంలో రాబోతుందని దానికి తొలి అడుగు ఈ కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం అని ప్రతి ఒక్క బూత్ కమిటీ సభ్యుడు విధిగా తమ డివిజన్లోని కాంగ్రెస్ కార్యకర్తలను సభ్యత్వ నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి లివేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిసూరంశెట్టి కిషోర్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిరియాల వెంకటరమణ గుప్తాలి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లితూమాటి నవీన్ రెడ్డిలి మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్ మున్సిపల్ కౌన్సిలర్ లిమునుగోటి వెంకటేశ్వరరావులి మరియు మండల పట్టణ బూత్ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి స్విమ్మర్స్ అశోషియేషన్ అధ్యక్షులు ఆధ్వర్యంలో చేయూత



మధిరజనవరి 8 ప్రజా పాలన ప్రతినిధి :మధిర మున్సిపాలిటీ పరిధిలో స్విమ్మర్స్ అసోషియేషన్ లిఅధ్యక్షులు జంగా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలోలి మధిర పట్టణం నందు ప్రకాశం రోడ్ లో నివాసం ఉంటూ అనారోగ్యంతో బాధపడుతున్న లిబూరెల కృష్ణ కుమారికిలి స్విమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లివైద్య ఖర్చుల నిమిత్తం రూ.16,700 లు అందజేశారులి. ఇటీవలే ఆమెకు మెడిసిన్ రియాక్షన్ వలన బ్రెయిన్ మరియు బాడీ ఇన్ఫెక్షన్ అయ్యి అనారోగ్యం బారిన పడి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన స్విమ్మర్ సభ్యులు వైద్య ఖర్చుల నిమిత్తం అందరూ కలిసి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చల్లా సత్యనారాయణ, స్విమ్మర్ సభ్యులు ఆవుల సంతోష్ కుమార్, వేమూరి సునీల్, జింకల కోటేశ్వరరావు, మేడ గోపినాథ్, కలర్స్ పాషా, వేముల నవీన్ కుమార్, సైదులు, వడ్లమూడి సాయి, శీలం శ్రీనివాస రెడ్డి, మైనీడి అరుణ మరియు స్విమ్మర్ సభ్యులు పాల్గొన్నారు.

## పిల్లలందరూ కోవిడ్ వ్యాక్సినేషన్ తీసుకోవాలి

### కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్




మేడిపల్లి, జనవరి 8 (ప్రజాపాలన ప్రతినిధి) :15 నుంచి18 సంవత్సరాల మధ్య గల పిల్లలందరూ కోవిడ్ వ్యాక్సినేషన్ తీసుకోవాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 16 వ డివిజన్ కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్ సూచించారు. కార్పొరేషన్ పరిధిలో విజన్ డిగ్రీ కాలేజీ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 15 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలు నిండిన వయసు గల పిల్లలందరికీ వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ కార్పొరేటర్ బండి రమ్య సతీష్ గౌడ్ పాల్గొని వాక్సినేషన్ సెంటర్లను సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ థర్డ్ వేవ్ కరోనాను అరికట్టడానికి ప్రజలందరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## ఘనంగా పైడిపల్లి వెంకట భార్గవ్ జన్మదిన వేడుకలు

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ



బోనకల్, జనవరి 7 ప్రజా పాలన ప్రతినిధి: ఖమ్మం జిల్లా డిసిసి కార్యదర్శి పైడిపల్లి కిషోర్ కుమార్ తనయుడు పైడిపల్లి వెంకట్ భార్గవ్(కన్నా) పుట్టినరోజు సందర్భంగా బోనకల్ వృద్ధాశ్రమంలో బ్రెడ్లు , పండ్లు కలకోట యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భద్ర నాయక్ ,కలకోట గ్రామశాఖక యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జంగం రాజేష్, మధిర నియోజకవర్గ జనరల్ సెక్రటరీ యమల రవి కుమార్, బోనకల్ మండలం సోషల్ మీడియా కోఆర్డినేటర్ యాలద్రి, కలకోట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల చైర్మన్, తోటపల్లి రత్నాకర్ , కటికల శ్యాంబాబు, బండిరాజేష్ జంగం సంతోష్, యామాల వినోద్ వేము ,ప్రశాంత్, అబ్బూరి సందీప్, జంగం ప్రశాంత్, అబ్బూరి అజయ్, మేకల అరవింద్, తదితరులు పాల్గొని పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# ప్రజాపాలన

**సంపాదకీయం**

**ఆదివారం 09, జనవరి 2022**

## సాంస్కృతిక ఆధిక్యాలపై సమరం

విప్లవ రచయితల సంఘం 28వ మహాసభల ఇతివృత్తం సంస్కృతి–మార్క్సిజం. సాహిత్య సంస్థగా సంస్కృతిని విరసం మొదటి నుంచీ ఒక ప్రత్యేక అంశంగా అధ్యయనం చేస్తోంది. దానిపై సభలు సమావేశాలు నిర్వహించింది. ఏ సిద్ధాంత పరిశీలనన్కైనా ప్రజా, వర్గపోరాటాల వెలుగులో నిరంతరాయంగా కొనసాగవలసిందే. సంస్కృతి గురించిన అన్వేషణ కూడా అంతే. భారత విప్లవోద్యమ ఆచరణ వెనుక ఉన్న అవగాహనలు మన స్థల కాలాల్లో సంస్కృతీ అధ్యయనానికి ఉపయోగపడతాయి. విప్లవోద్యమం వర్గపోరాటాన్ని నిర్వహించడానికి గ్రామాన్ని కేంద్రం చేసుకున్నది. ఊళ్లోని సాంఘిక కట్టుబాట్లను, సాంస్కృతిక రూపాలను వ్యతిరేకిస్తూ పోరాటాన్ని చేపట్టింది. గ్రామస్థాయిలో అది సంస్కృతి కోసం చేసే పోరాటంగా మారింది. భూస్వామ్యం బలంగా ఉన్న చోట ఆధిక్య సంస్కృతిలో జోక్యం చేసుకోవడం దానికదే రాజకీయ పోరాటంగా మారుతుంది. దీని వెనుక విప్లవోద్యమ సైద్ధాంతిక అవగాహన ఉన్నది. పునాదిఉపరితలం అనే విచికిత్స కంటే సామాజిక నిర్మితి అనే భావన పని చేసింది. అందువల్ల విప్లవోద్యమ ఆచరణ ఏకకాలంలో సాంస్కృతిక, రాజకీయ పోరాటాలుగా సాగింది. అది కుల ఆధిక్య సాంఘిక సాంస్కృతిక సంబంధాలున్న గ్రామం కావచ్చు. తెగ ఆధిక్య సంస్కృతులు పెనవేసుకుపోయిన ఆదివాసీ గ్రామం కావచ్చు. రెండు చోట్ల పితృస్వామ ఆధిక్య సంస్కృతి ఉన్నదే. ఆ రకంగా సంస్కృతిని ఉత్పత్తి సంబంధాల్లో, కుల, తెగ, పితృస్వామ్య కుటుంబ సంబంధాల్లో భాగంగా విప్లవోద్యమం గుర్తించింది. సాంస్కృతిక ఆధిపత్యాలకు వ్యతిరేకంగా మానవ ఆచరణను పదునెక్కించింది. 'సంప్రదాయక' మార్క్సిస్టు అవగాహనలో ఉపరితలంలో మానవ ఆచరణకు చోటు లేదనే సంప్రదాయక వాదనను విప్లవోద్యమం తన ఆచరణ నుంచే ఓడించింది. సాంస్కృతిక ఆధిక్యాల గురించి గ్రాంసీ తదితరుల సిద్ధాంత సూత్రీకరణలు ఆ రోజుల్లో తెలియకపోయినా విప్లవోద్యమ ఆచరణ వెనుక ఈ భావనలన్నీ ఉన్నాయి. ఇప్పుడు వాటిని సిద్ధాంతపరంగానే స్వీకరించడం వల్ల మార్క్సిస్టు సాంస్కృతిక సిద్ధాంతాన్ని రూపొందించడం తేలిక అవుతుంది. సాంస్కృతిక ఆధిక్యాల స్థూల రూపాలను, స్థూల పనితీరును పరిశీలించినంత మాత్రాన సరిపోదు. వాటి సూక్ష్మ రూపాల మీద కూడా దృష్టి కేంద్రీకరించాల్సి ఉంది. భారతదేశంలోని సంస్కృతీ సంక్లిష్టతల్లో ఇదొక ముఖ్యమైన విషయం. సాంస్కృతిక ఆవరణ అంటేనే అనేకానేక సూక్ష్మరూపాల ఆధిక్యతల ప్రపంచం. నిరంతరం ప్రజల ఆచరణలోంచి, ఆలోచలనల్లోంచి, మనసుల్లోంచి ఆధిక్యతలు పునరుత్పత్తి అవుతుంటాయి. వర్తమాన సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిణామాల వల్ల సంస్కృతి మారుతున్నట్లు కనిపిస్తుంది. కొత్తరూపాల్లో పుడుతున్నట్లనిపిస్తుంది. ఇవన్నీ ప్రజల మనోప్రపంచంలో వేళ్లూనుకుని అక్కడి నుంచి విజృంభిస్తుంటాయి. అసమ సమాజ చరిత్ర పొడవునా సంస్కృతి ప్రధానంగా ఆధిక్య, ప్రతికూల లక్షణాలతో కొనసాగుతూ వచ్చింది. ఇది ఆయా కాలాల్లో పాలకవర్గ అధికారం సుస్థిరంగా ఉండడానికి దోహదపడింది. దోపిడీ వ్యవస్థలకు రక్షణ కవచంగా పని చేసింది. ఈ సంస్కృతీ స్వభావం రద్దు కావాలంటే హేతుచింతన ఒక్కటే ఆయుధం. వ్యక్తి స్వేచ్ఛ, పాతసముదాయాల కంటే ఉన్నతమైన కొత్త సముదాయాల్లో వ్యక్తి స్వేచ్ఛాయుతంగా భాగం కావడం, బహిరంగ ప్రజాక్షేత్రంలో మూకపద్ధతి పోవడం, తార్కికమైన చర్చా సంప్రదాయం ఏర్పడడం వంటివి మాత్రమే మనుషులను పాత సంస్కృతీ బంధనాల నుంచి విముక్తం చేస్తాయి. విప్లవంలో దోపిడీ నుంచి విముక్తి అనే అతి ముఖ్యమైన భావనలాగే సాంస్కృతిక విముక్తి అనే మానవీయ ప్రక్రియ సాగవలసి ఉన్నది. సాంస్కృతిక ఆధిక్యాలు పని చేస్తున్నాయంటే ప్రజలు సాంస్కృతిక బంధనాల్లో, బానిసత్వంలో ఉన్నట్లే. దీనికి వ్యతిరేకంగా భారతదేశ చరిత్ర పొడవునా అనేక సాంస్కృతిక తిరుగుబాట్లు జరిగాయి. వాటిలో ఆ కాలపు పరిమితులు ఉండవచ్చు. అసల్కైన సంస్కృతిని నిర్మించడానికి అవసరమైన అవగాహన వాటికి లేకపోయి ఉండవచ్చు. ముఖ్యంగా కేవలం సంస్కృతి కోసం పోరాటంగానే జరిగి ఉండవచ్చు. మిగతా సామాజిక వ్యవస్థల్లో, సంబంధాల్లో మార్పుకు తగిన సన్నాహాలకు అప్పట్లో అవకాశం ఉండకపోవచ్చు. అయినా వాటిలోని సాంస్కృతిక స్ఫూర్తి విలువైనది. ఈ మొత్తానికి వారసురాలిగా విప్లవోద్యమం ఏకకాలంలో రాజకీయార్థిక పోరాటంగా, సాంస్కృతిక భావజాల నాగరికతా నిర్మాణ పోరాటంగా సాగుతున్నది. వర్గపోరాటంలో భాగంగా అనేక పోరాటాలు జరిగినప్పుడే మానవ జీవితంలోని సాంఘిక సాంస్కృతిక పార్శ్వాలు అర్థవంతమవుతాయి. సంస్కృతి కోసం చేసే పోరాటానికి వర్గపోరాటం పునాది అవుతుంది. సంస్కృతీ పోరాటం వర్గపోరాటానికి రక్షణ కవచం అవుతుంది. సంస్కృతి కోసం చేసే పోరాటం దానికదే వర్గపోరాటం. ఆంధ్రప్రదేశ్‌లో సాగుతున్న అమరావతి, మూడు రాజధానుల నాటకం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ఆకాంక్షలను కాలరాస్తున్నది. ఇది కేవలం సమాన అవకాశాలకు, అభివృద్ధికి సంబంధించిందే కాదు. ఆ ప్రాంతాల సాంస్కృతిక ప్రతిపత్తికి సంబంధించింది కూడా. తెలంగాణలో ప్రజా సంఘాల నిషేధం, ప్రింటింగ్ ప్రెస్‌పై దాడి, ప్రెస్ యజమానులపై కేసులు, నలుగురు కలిసే నివాళి సభలను అడ్డుకోవడం వంటి అనేక దురాగతాలు రాజ్య సంస్కృతిలో భాగం. ఇంకో పక్క వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఏడాదికి పైగా రైతులు, దండకారణ్యంలో సైనిక క్యాంపుల ఏర్పాటుకు వ్యతిరేకంగా ఆరు నెలలకు పైగా ఆదివాసులు జేగేయమానమైన పోరాట సంస్కృతిని ఎత్తిపడుతున్నారు. బీసీ కుల గణన చర్చలో కూడా సాంస్కృతిక కోణం ఉన్నది. ఇలాంటి అనేక సానుకూల అంశాలను ఆధారం చేసుకొని చారిత్రక భౌతికవాద పద్ధతిలో సాంస్కృతిక సిద్ధాంతాన్ని రూపొందించవలసి ఉన్నది. దీనికి ఇంతకాలం విప్లవ, విప్లవ సాహిత్యోద్యమం సంస్కృతిపై చేసిన పరిశీలనలు, సూత్రీకరణలు దోహదం చేస్తాయి. వాటిని అందిపుచ్చుకొని మరింత ముందుకు వెళ్లడమే ఈ మహాసభల లక్ష్యం.

# ఓటరు గుర్తింపు కార్డు - ఆధార్ అనుసంధానం



పార్లమెంటు శీతాకాల సమావేశాలలో ఆఘమేఘాల మీద ఆమోదించిన ఎన్నికల (సవరణల) చట్టం 2021, ప్రజాప్రాతినిధ్య చట్టానికి సవరణలను చేసింది. ఈ సవరణను ఆన్‌లైన్‌లో మొబైల్ ద్వారా ఓటింగు ప్రక్రియగా మార్చటానికి తొలి అడుగుగా చూడాలి. ఆది నుండే ఓటరు గుర్తింపును ఆధార్‌తో అనుసంధానం చేయడం బయో మెట్రిక్ ఆధారిత ఓటు వ్యవస్థను ఏర్పాటు చేయటానికే. ఈ పని, ఓటరు జాబితాలో నకిలీ–దొంగ ఓట్లను తొలగించడానికి ఉపయోగపడుతుందనేది అనుసంధానాన్ని బలపరుస్తున్న వారు చేస్తున్న వాదన. ఇప్పటికే ఈ ప్రక్రియ తెలుగు రాష్ట్రాలలో అమలుచేసినందున, పర్యవసానాలను పరిశీలించటం ముఖ్యం. అనుభవం చెబుతున్న పాఠం ఏమిటంటే, ఈ అనుసంధానం ఓటరు జాబితానుండి ఎంపిక చేసినవారిని తొలగించడానికి దోహదపడుతున్నదని.

**ఓటరు జాబితా ఎందుకని కీలకం ?**

మన దేశంలో ఓటు హక్కు సార్వజనికమైనది. కుల, మత, ప్రాంత, వర్గ రహితంగా 18 ఏళ్లు పైబడినవారు, భారత దేశపౌరులై ఉంటే నివాసమున్న ప్రాంతంలో ఓటు వినియోగించుకోవచ్చు. జాబితా తయారు చేసేటప్పుడు ఈ రెండంశాలను మాత్రమే పరిగణించాలి. ఇంటింటికి తిరిగి తనిఖీ చేయాలి. ఓటు వినియోగించుకునేటప్పుడు ధృవీకరణగా పదకొండు రకాల కార్డులలో ఏది ఉన్నా ఓటు వేయొచ్చు. కీలకమైనది ఓటరు గుర్తింపు కార్డు కాదు, జాబితాలో పేరుండటం. అందుకనే అతి పెద్ద ప్రజాస్వామ్యమైన దేశంలో ప్రజాతంత్ర ప్రక్రియ అయిన ఎన్నికలలో ఓటరు జాబితా ప్రామాణికమైనది. ఈ ఓటరు జాబితాలో పేరులేకపోతే ఓటరు కార్డుతో సహా ఏ గుర్తింపు కార్డున్నా ఓటు హక్కు వినియోగించుకోలేం.

**తెలుగు రాష్ట్రాల అనుభవం ఏంటి ?**

సరళీకరణ పర్వంలో సమైక్య రాష్ట్రం ఒక ప్రయోగశాలన్న విషయం తెలిసినదే. ఆ ఒరవడి నేటికీ కొనసాగుతూనే ఉన్నది. ఈ ప్రయోగాలకవసరమైన సుశిక్షిత అధికార యంత్రాంగం తెలుగు రాష్ట్రాలలో ఉన్నది. కేంద్ర ఎన్నికల సంఘం తెలుగు రాష్ట్రాలను ఎంచుకోవటానికి కూడా ఇదే ముఖ్య కారణం. ఆంధ్రా, తెలంగాణలు ఈ కార్యక్రమాన్ని 2014 నుండే మొదలుపెట్టాయి కనుక, ఈ రెండు రాష్ట్రాల ప్రజల ఓటరు గుర్తింపును ఆధార్‌తో అనుసంధానం చెయ్యడం దాదాపు పూర్తి అయిపోయింది. కోర్టు ఆదేశాన్ని ధిక్కరించి ఎన్నికల జాబితాను తాజా పరిచేటప్పుడు, ఆధార్ అనుసంధానంతో ఉన్న సమాచారాన్ని వాడారు. ఈ ఆధార్ అనుసంధానం కేవలం ఆధార్ సమాచారానికి మాత్రమే పరిమితమవ్వలేదు. ఆధార్‌తో అనుసంధానమైన అనేక రకాల సమాచారంతో దీనిని జతపరిచారు. వివిధ డేటాబేసుల సమాచార అనుసంధానం ఆధార్‌ను వినియోగించి నకిలీ ఓటరును గుర్తించడానికి ఎన్నికల సంఘం అనుసరిస్తున్న విధానం ఏమిటో సామాన్య ప్రజలకు తెలువలేదు. దానికి సంబంధించిన వివరాలు కూడా ప్రజలకు అందుబాటులో లేవు, సమాచార హక్కు కింద పంపిన దరఖాస్తులకు జవాబులేదు. ఓటరు ఆమోదం లేకుండా ఆధార్ సమాచారాన్ని, సేకరించడంపై అనేక ప్రశ్నలు తలెత్తిన తరువాత కేంద్ర ఎన్నికల సంఘం కార్యక్రమానికి ఆధార్ సమాచార సేకరణకు అనుసరిస్తున్న పద్ధతిని తెలియజేయమని రాష్ట ప్రధాన ఎన్నికల అధికారులకు 2018లో లేఖ రాసింది. ఈ కరెస్పాండెన్స్ విషయమై సేకరించిన అర్‌టీఐల ద్వారా వెలుగు చూసిన విషయమేంటంటే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు స్టేట్ రిసోర్స్ డేటా హబ్ (ఎస్.ఆర్.డి.హెచ్) లోని సమాచారాన్ని ఎన్నికల జాబితాను తాజా పర్చటానికి వాడినట్లు తేలింది.

సాధారణంగా, స్టేట్ రిసోర్స్ డేటా హబ్ (ఎస్.ఆర్.డి.హెచ్) లలో, రాష్ట్ర ప్రజల గురించి భారత ఏకైక గుర్తింపు అధికార వ్యవస్థ (యు.ఐ.డి.ఎ.ఐ) అందించిన సమాచారం, లేదా రాష్ట్ర ప్రభుత్వాలు సేకరించిన అదనపు సమాచారం కలిగి ఉంటుంది. ఈ సెంటరు రాష్ట్రాలకు ఆధార్ వంటిదేకాని, బయోమెట్రిక్ వివరాలు లేని సమాచారాన్ని రాష్ట్రాలకు అందించడానికి యు.ఐ.డి.ఎ.ఐ స్టేట్ రిసోర్స్ డేటా హబ్ (ఎస్.ఆర్.డి.హెచ్) లను ఏర్పాటుచేసింది. ఆధార్ సమాచారం ఎంత సురక్షితమో అందరికీ తెలిసినదే. అనేక సార్లు ఆధార్–బయోమెట్రిక్ డేటాతో సహా లీక్ అయ్యింది. అంతేకాక ఇప్పుడు ప్రైవేట్ సంస్థలు స్టేట్ రిసోర్స్ డేటా హబ్ (ఎస్.ఆర్.డి.హెచ్)లను నిర్వహిస్తున్నాయి. కులం, మతం, ఇతర సున్నిత సమాచారాన్ని ఆధార్‌లో సేకరించకూడదనే నిబంధన ఉన్నందున యు.ఐ.డి.ఎ.ఐ ఈ సమాచారాన్ని రాష్ట్రాలు ఆధార్ సమాచార సేకరణలో భాగంగా సేకరించమని సిఫార్సు చేసింది.

రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర సెన్సస్‌ను చేపట్టాయి. ఓటరు వివరాలు, ఆధార్ సమాచారం, కులం, మతం, రేషన్, సబ్సిడీలు, బ్యాంకు ఖాతా, ఆస్తి.. వగైరా వంటి సున్నితమైన వ్యక్తిగత సమాచారాన్ని కూడా సేకరించాయి. ఒక్క మాటలో చెప్పాలంటే ఒక పౌరునికి సంబంధించిన సంపూర్ణ సమాచారం సేకరించారు. ఈ సర్వేలు 'సమగ్ర కుటుంబ సర్వే 2014', 'స్మార్ట్ ప్లస్ సర్వే 2016 పేరుతో జరిగాయి. నిజానికి స్టేట్ రిసోర్స్ డేటా హబ్ (ఎస్.ఆర్.డి.హెచ్) రాష్ట్ర ప్రజలపై ఎక్కు పెట్టిన ఓ నిఘా వ్యవస్థ. దీనిలో ఉన్న సాఫ్ట్‌వేర్ ప్రోగ్రాములను ఉపయోగించి ఎన్నికల జాబితాను తాజా పరిచారు. ఫలితంగా 2018లో తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షల ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోలేకపోయారు. భారతదేశం అంతటా కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ఓటరు గుర్తింపును ఆధార్‌తో అనుసంధానం చేసింది. ఫలితంగా దాదాపు 30 కోట్ల మంది ప్రజల ఓటరు గుర్తింపును తొలగించడం జరిగింది.

**ఓటుహక్కు నిరాకరణ**

ఇంటింటికీ తిరిగి ధృవీకరించే పద్ధతి ద్వారా ఓటరును ధవీకరించే విధానాన్ని (2015లో) ఉపసంహరించారు (సమాచార హక్కు ద్వారా పంపిన ప్రశ్నలకు భారత ఎన్నికల సంఘం ఇచ్చిన జవాబుల ఆధారంగా). ప్రస్తుతం జాబితాలు తయారు చేసే ప్రాతిపదిక, నిర్ణయాధికారం, ఒక ప్రైవేటు ఐటి కంపెనీ నిర్వహణలో ఉన్న సాఫ్ట్‌వేర్ ఆధీనంలో ఉంది. కేంద్ర ఎన్నికల సంఘం పాత్ర, స్వయంప్రతిపత్తి డోలాయమానంలో పడగా, కీలకమైన ఓటర్ల జాబితాను సరిదిద్దడానికి ప్రజలకు తెలియని సాఫ్ట్‌వేర్ దయా దాక్షిణ్యాలపై ఆధారపడడం సార్వత్రిక వయోజన ఓటు హక్కు భావననే నిర్మూలిస్తున్నది. ఆంధ్ర, తెలంగాణ అనుభవం ఓటర్ల అణచివేత, ఓటుహక్కు నిరాకరణలను ఎత్తిచూపుతున్నది.

**రహస్య ఓటు–మొబైల్ ఓటింగ్**

ఇటీవలే అక్టోబరు 2021లో మొబైల్ ఓటింగు ప్రయోగాన్ని ఖమ్మం జిల్లాలో ఎన్నికల సంఘం చేపట్టింది. ఓటు వేసేటప్పుడు, తనిఖీకై ఫేషియల్ రికగ్నిషన్, ఓటరు గుర్తింపు, ఆధార్ సంఖ్య, ఫోన్ నంబర్లను జతగా పరిగణించి మొబైల్ యాప్ ద్వారా ఓటు నమోదు చేయించారు. ఈ పద్ధతిలో ఓటు ఎవరికి వేశామనేది రహస్యంగా ఉండే ప్రసక్తే లేదు. ధన ప్రభావం ఎన్నికలను ఎంత అవహాస్యం చేస్తుందో చెప్పనక్కరలేదు. ఒక వ్యక్తి ఎవరికి ఓటు వేస్తున్న విషయం తెలుస్తుంది, దుండగులు, గూండాల పర్యవేక్షణలో ఓట్లు వేసే విధంగా మారుతుంది. ఈవీయంలు ట్యాంపరింగ్ చేయకుండా డిజైన్ చేస్తే, పేపర్ బేలెట్ కాలంలో బూత్‌లను స్వాధీనం చేసుకోవడం వంటి చర్యలకు అడ్డు పడుతుంది. కానీ ఇప్పుడు ప్రవేశ పెడుతున్న పద్ధతులు పాత పద్ధతులను కొత్త పుంతలు తొక్కించేవిగా ఉన్నాయి. అధునాతన సర్వర్లు, డేటా సెంటర్లు, సాంకేతిక సాధనాలపై ఆధిపత్యం పొందిన కార్పొరేషన్లు, దిగ్గజాలూ నయా దుండగులూ మాల్‌వేర్‌ను ఉపయోగించి ఎన్నికల ఫలితాలను తారుమారు చెయ్యడం సాధ్యమవుతుంది. తద్వారా ఇ-ఓటింగుతో ఎన్నికల ప్రక్రియను ఒక ప్రహసనంగా మార్చవచ్చు. ఇప్పుడు తీసుకు వచ్చిన చట్టం ఇ–ఓటింగు కేంద్రంగా కనిపించనప్పటికీ, ఈ అనుసంధానం ఎన్నికల ప్రక్రియ సమగ్రతనే ప్రశ్నార్థకంగా మారుస్తుంది. ఒక ఓటును, వేసిన వ్యక్తి వివరాలతో జత చేయటమంటే 'రహస్య ఓటు పద్ధతిని' అంతమొందించటమే.

ఈ అనుసంధానం ప్రతి వ్యక్తినీ ప్రొఫైల్ చేయటానికి, తద్వారా వారిని ఎలా ప్రభావితం చేయాలో నిర్ధారించుకోవటానికి రాజకీయ పార్టీలకి తోడ్పడుతుంది. ఓటింగ్ ప్రక్రియలో, ఓటింగ్ రోజున వ్యక్తులను, తమకనుగుణంగా మలుచుకోవటానికి అవకాశమిస్తుంది. అధికారంలో ఉన్న పార్టీలకు ఈ అవకాశాలు మెండుగా ఉంటాయి. గత సార్వత్రిక ఎన్నికలకు కొన్ని నెలల ముందు సంక్షేమ పథకాల ప్రయోజనం పొందుతున్న వారి సమాచారాన్ని తీసుకు రమ్మని బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులకు అమిత్ షా ఆదేశాలు జారీ చేశారు. 2019 ఎన్నికలలో ఈ సమాచారాన్ని ఎలా వినియోగించుకున్నారన్నది మనకు తెలును. ఆది నుండి ఆధార్‌ను దేశమంతటా రుద్దిన తీరే అప్రజాస్వామికం, రాజ్యాంగ విరుద్ధం.

ఇప్పటికే మన దేశంలో బడా పెట్టుబడి ఎలక్టోరల్ బాండ్లద్వారా తన స్థానాన్ని మరింత పదిలం చేసుకుంది, ఇప్పుడు ఈ అనుసంధానం 'ఒకే దేశం ఒకే ఎన్నికలు' వ్యవస్థ దిశలోకి పయనంగా మనం చూడాలి. స్థానిక, అసెంబ్లీ–సార్వత్రిక ఎన్నికలను ఏకకాలంలో జరపడం తమ లాభార్జనకు అనుకూల విధానాలను ముందుకు తీసుకువెళ్ళడానికి పాలక కూటమికీ, దానితో పాటు బడా పెట్టుబడిదారులకూ తోడ్పడుతుంది. ఒకే దేశం ఒకే ఎన్నికలు కేవలం ఎన్నికల వ్యవహారమే కాదు, ఇది భారత ఎన్నికల వ్యవస్థనంతటినీ భారత బడా పెట్టుబడిదార్ల అవసరాలకు తోకగా మార్చే పరివర్తన కూడా. ఈ దాడి నుండి భారత ప్రజాస్వామిక వ్యవస్థ బతికి బట్ట కట్టాలంటే ఈ అనుసంధానానికి వ్యతిరేకంగా పోరాటం జరగాలి.

## కపోతం



నింగిలో ఎగురుతూ
నేలపై ఆడుతూ
కొండ కోన తిరుగుతూ
పరిమళాలు తాకుతాం...!!

సెలయేరులో స్నానమాడి
లేత కిరణాలకు వేడిని పొంది
హాయి హాయిగా ఆకాశాన
ప్రయాణం మొదలు పెడతాం..!!

ఆకు ఫలాలు భుజియిస్తూ
మలయమారుతాలు స్పర్శిస్తూ
తొలకరి చినుకులు పులకించి
దండు దండుగా విహరిస్తాం

చెట్టు తొర్రలు మా నిలయాలు
తోటి పక్షులే ఆనందాలు
రెక్కలల్లార్చి ఎగురుతూ
కమ్మని పాటలెన్నో పాడుదాం....!!

విశ్వశాంతికి చిహ్నం మేము
విశాల జగతికి అందం మేము
వినీల నింగిన ఎగిరే మేము
ఎల్లలెరగని రాయబారులం

## శభాష్



మరోసారి రైతు
దులిపాడూ తల పాగా!
మనసు గాయపడితే
తన నిరసన తెలిపేగా!!
జనకుడు నాగలి పడితే
సీతమ్మ దొరికింది
స్వయంవరం ప్రకటిస్తే
రాముడి భార్యయ్యింది
జనకుడినే చంపేసి
రామ భజన చేస్తుంటే
ఈ ద్రోహుల పాలనను
ఏమనుకోవాలి?
కొత్త కొత్త చట్టాల
కుట్రలు తెలియాలి!
భూపతులని, నరపతులని
భూములు కాజేస్తుంటే
ఎన్నాళ్లు కన్నీళ్లై
రైతులు బతకాలి?
తల్లిని దూరం చేస్తే
ఉరి తాళ్లని వెతకాలి?
సహనం హద్దులు దాటి
శాంతం బద్దలయితే
నియంతృత్వం మీదే
సాలును పోస్తాడు రైతు
దేశానికి మేలు చేసే
పంటను వేస్తాడు రైతు
అన్నం తినే మనుషులు
అతనికండగుంటారు
మరోసారి తలపాగే
జెండాలెగరేస్తాడు!

# రైతుల పండుగ రైతు బంధు సమైక్య రాష్ట్రంలో తెలంగాణ రైతుల కష్టాలు రాస్తే రామాయణం వింటే మహాభారతం



ఎర్రుపాలెం డిసెంబర్ 8 ప్రజా పాలన ప్రతినిధి:తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో రైతే రాజు రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలతో రైతుకు భరోసా. శనివారం ఇనగాలి గ్రామంలో జరిగిన రైతు బంధు సంబరాల్లో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు తెలంగాణ రాష్ట్రంలో రైతుల పండుగగా, రైతు బంధు పండుగ జరుగుతోందని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని ఇనగాలి గ్రామంలో జరిగిన రైతు బంధు సంబరాల్లో ముఖ్య అతిథిగా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పాల్గొని కేక్ కట్ చేసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తెలంగాణ రైతుల కష్టాలు రాస్తే రామాయణం వింటే మహాభారతం గా ఉండేదని, అలాంటి పరిస్థితుల నుండి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రైతే రాజు గా మారారని గుర్తు చేశారు. 75 ఏళ్ల స్వతంత్ర భారత దేశంలో రైతుల గురించి ఏ నాయకుడు ఆలోచించని విధంగా గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల గురించి ఆలోచించి రైతు కి అవసరమైన పెట్టుబడి సహాయం రైతు బంధు నుండి అందిస్తూ, భారీ సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి వాటి ద్వారా పుష్కలంగా సాగునీరు అందిస్తున్నారని ,రైతు బీమా, పంట కొనుగోలు ,24 గంటల ఉచిత విద్యుత్ లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ రైతుల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నారని పేర్కొన్నారు. ప్రతి రైతు కుటుంబానికి రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు భరోసా కల్పిస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత టిఆర్ఎస్ సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల తో పల్లెల్లో పండుగ వాతావరణం నెలకొందని ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ చైర్మన్ చిత్తారు నాగేశ్వరావు, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, ఎర్రుపాలెం మండలం ఎంపీపీ దేవరకొండ శిరీష, వైస్ ఎంపీపీ రామ కోటేశ్వర రావు, సర్పంచ్ వెంకట రెడ్డి, ఎంపీటీసీ పొట్ట పింజర నరసింహ, ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు, ఎంపీటీసీ మల్లికార్జున్ రెడ్డి, ఎంపీటీసీ కిషోర్ బాబు, రేమిడిచర్ల సర్పంచ్ పురుషోత్తం రాజు, బనిగండ్లపాడు సర్పంచ్ జంగా పుల్లా, సర్పంచ్ ఎర్రమల భాస్కర్ రెడ్డి, ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు, రామనపాలెం సర్పంచ్ కొత్తపల్లి విద్యాసాగర్, మార్కెట్ డైరెక్టర్ పొట్టపింజర చిట్టిబాబు, సొసైటీ మాజీ చైర్మన్ బాల రాఘవ రెడ్డి, ఎర్రుపాలెం సొసైటీ చైర్మన్ శ్రీనివాస రావు, సొసైటీ చైర్మన్ కుడుముల మదన్ మోహన్ రెడ్డి, ఇనగాలి సొసైటీ చైర్మన్ మధన్ రెడ్డి, పెద్ద గోపవరం సొసైటీ చైర్మన్ అక్కి రెడ్డి, మండల పార్టీ పంబి సాంబ శివరా వు, కార్య దర్శి యన్నం శ్రీనివాస్ రెడ్డి, పొట్ట పింజర వెంగళరావు, జిల్లెపల్లి బాబు రావు, మండల యువజన నాయకులు కొండెపాటి సాంబశి వరావు, విద్యార్థి సంఘం అధ్యక్షుడు మగినం పౌలు రాజు, కామిశెట్టి పవన్ కుమార్, దేవర కొండ చిరం జీవి, సతీష్, బుడిగెలి ప్రకాష్, పల్లెకంటి సుధీర్, తదితర టిఆర్ఎస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షు లు, ఆలయ కమిటీ చైర్మన్ రైతు సమన్వయ సమితి సభ్యులు, రైతులు అత్యధిక సంఖ్యలో పాల్గొని రైతుబంధు సంబరాలను జయప్రదం చేసినారు.

## పెద్దతుండ్ల గ్రామంలో జరగబోయే ఉర్సులో పెద్ద ఎత్తున పాల్గొనాలి



ఇబ్రహీంపట్నం జనవరి 8 ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం మండల పరిధిలో పెద్దతుండ్ల ( తులేకలాన్ ) గ్రామంలో పురాతనమైన మదార్ సావుల దర్గాను గ్రామపంచాయితీ పాలకవర్గం , ప్రజలు , యువకులు కలిసి గతేడాది పునర్నిర్మించి , ఉర్సు పండుగను ఘనంగా నిర్వహించిన విషయం తమరికి విదితమే. సాంప్రదాయాలు , ఆచారాలు కొనసాగించి మన భవిష్యత్ తరాలకు గంగా , జమునా తెహజీబ్ సాంస్కృతిక వారసత్వాన్ని అందించే ప్రక్రియలో భాగంగా ఈ యేడాది కూడా మదార్ సావుల ధర్గా ఉర్సు ఉత్సవాలు కొనసాగించాలని గ్రామపంచాయితీ పాలకవర్గం , గ్రామ పెద్దలు , భక్తులు నిర్ణయించినారు. తేదీ 10.01.2022 , సోమవారం ఉదయం 9.00 గంటలకు నిర్వహించే తులెకలన్ ఉర్సు పండుగలో అందరు పాల్గొని , అన్నప్రసాదం స్వీకరించి భగవంతుడి కృపకు పాత్రులు కావలసిందిగా కోరుతున్నాం. ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి భక్తులు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ , తప్పనిసరిగా మాస్కులు ధరించి పాల్గొనాలని తెలియజేశారు.

## భుగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించిన చందానగర్ డివిజన్ కార్పోరేటర్: మంజుల రఘునాథ్ రెడ్డీ



శేరిలింగంపల్లి – ప్రజాపాలన :చందానగర్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలని లో మ్యాన్ హెూల్స్ నుంచి యంత్రంతో పుడికను తోలగింపు కార్యక్రమాన్ని కాలని వాసులతో కలిసి చందానగర్ డివిజన్ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డీ పరిశీలించారు. అనంతరం వేమన రెడ్డి కాలనీ లో జరుగుతున్న భుగర్భ డ్రైనేజీ పైప్ లైన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ. కాలనిలలో మురుగు నీరు రోడ్లపై ప్రవహించకుండా చర్యలు తిసుకోవడం జరుగుతుందన్నారు. కోన్ని కాలనీలలో పురాతన డ్రైనేజీ వ్యవస్థను పుర్తిగా పునరుద్ధరించడం జరగాలని ప్రభుత్వ విప్ గాంధీ సహకారంతో జిహెచ్ఎంసి వారికి తెలియ చేయడం జరిగిందని త్వరలోనే త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలని వాసులు ప్రభాకర్ గారు సాయి బాబా. మాధవరావు. శివ. నారాయణ గారు రమేష్ .జీహెచ్ ఎంసీ అధికారులు హరీష్ . జగన్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమాల నిలయం తెలంగాణ రాష్ట్రం

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 08 జనవరి ప్రజాపాలన : సంక్షేమ పథకాలకు తెలంగాణ రాష్ట్రం నిలయమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కొనియాడారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే వికారాబాద్ మున్సిపాలిటీ, మండలానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లబ్ధిదారులకు మంజూరైన 35 లక్షల 4 వేల అరవై రూపాయల చెక్కులను పంపిణీ చేశామని పేర్కొన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేనివిదంగా బిడ్డ పురుడు పోసుకున్నప్పటి నుండి ప్రజా సంక్షేమ పథకాలు అందిస్తూ, తెలంగాణ రాష్ట్రం అంటేనే సంక్షేమానికి నిలయంగా మారిందన్నారు. తెలంగాణాలో ఏ ఇంట్లో ఆడబిడ్డ పెళ్ళి జరిగిన ప్రభుత్వ సాకారం ఉండాలని, ముఖ్యమంత్రి కెసిఆర్ కల్యాణలక్ష్మి షాదీముబారక్ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ అధికారి బోయిని క్రిష్ణయ్య ముదిరాజ్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నారెగూడెం కమాల్ రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సామల పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే సిఎం కెసిఆర్ లక్ష్యం

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 08 జనవరి ప్రజా పాలన : గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం ధారూర్ మండల పరిధిలోని రాంపూర్ తాండలో రైతుబంధు వారోత్సవాలలో భాగంగా రైతులకు సన్మానం చేసి అనంతరం ముగ్గుల పోటీలలో పాల్గొన్నవారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రైతులకోసం రైతు బంధు పథకం అమలు చేస్తూ, ఆదర్శవంతంగా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసిన పాలనాధక్షులు ముఖ్యమంత్రి కెసిఆర్ అని గుర్తు చేశారు. రైతన్నలకు పంట పెట్టుబడి సాయానికి విడతలవారీగా రూ.50 వేల కోట్లుకు పైగా రైతుల ఖాతాలలో వేయడం అపూర్వమైన విజయం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు స్వచ్ఛంధంగా పార్టీలకు అతీతంగా రైతులు ధన్యవాదాలు చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కోమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు



శేరిలింగంపల్లి– ప్రజాపాలన : సంక్రాంతి పర్వదిన దినోత్సవం సందర్భంగా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ %డ% కోమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్తంగా, లింగంపల్లి డివిజన్ పరిధిలో గల దూబే కాలనీ మరియు గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల నేతాజీ నగర్, లక్ష్మి అపార్ట్మెంట్లలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ప్రతి కాలనీలో ప్రధమ, ద్వితీయ, తృతీయం మరియు ఐదు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వటం జరిగింది. జడ్జిలుగా టి. వరలక్ష్మి వ్యవహారించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ, మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలే పండుగలని అన్నారు. ధనూర్ మాసంలో వచ్చే పండుగ సంక్రాంతి పండుగ అని, ఈ పండుగకు సమాజంలో ప్రత్యేకమైన విశిష్టత ఉందని అన్నారు. ఈ ధనుర్ మాసంలో మహిళలు ఉదయాన్నే లేచి, ఇంటి పరిసరాలలు పరిశుభ్రంగా చేసుకొని, ఇంటి ముందుర రకరకాల రంగులతో, రంగవల్లులు తీర్చి దిద్ది, గోబ్బేమ్మాలతో అలకరించటం మన ప్రాచీన సంప్రదాయం అని అన్నారు. ఈ రంగవల్లులు వేసే ప్రక్రియలో జరిగే వ్యాయామంతో, మహిళలకు అనేక గైనిక్ వ్యాధులు రాకుండా ఉండటానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. అలాగే పరిసరాల పరిశుభ్రతతో, ఇంటిలోకి క్రిమి కిటకాలు ప్రవేశించకుండా ఆరోగ్యంగా ఉంటామని, ఉండటంతో బాటు అందంగా ఇంటికి అలంకరణగా ఉంటాయని తెలిపారు. పట్టనికరణ నేపథ్యంలో అపార్ట్మెంట్ కల్చర్ వచ్చిన తర్వాత మన సంస్కృతి, సంప్రదాయాలు రోజు రోజుకి కనుమరుగు అవుతున్నాయని అన్నారు. మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు పరిరక్షించి, భవిష్యత్తు తరాలకు అందించటానికి ఈ పోటీలు ఏర్పాటు చెయ్యటం జరిగిందని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనత్మక శక్తి వెలికి తీయటానికి అవకాశం ఉందని అన్నారు కోవిడ్ వైరస్ దృష్ట్యా ఈ సంవత్సరం జంట సర్కిళ్ల పరిధిలో గల పరిమిత కాలనీలలో పోటీలు నిర్వహించి, అక్కడే బహుమతులు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ రామకృష్ణ, ఉమ చంద్రశేఖర్, కుమారి, పర్వీన్, జీవీ రావు పాల్గొన్నారు.

## మియాపూర్ డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీలోని సమస్కృతి పాఠశాలలో సంక్రాంతి సంబరాలు



శేరిలింగంపల్లి –ప్రజా పాలన :గ్రామీణ ప్రాంతాలను తలపించేలా సమస్కృతి పాఠశాల విద్యార్థులు సంక్రాంతి సంబరాలను నిర్వహించుకోవడం సంతోషకరమని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ అన్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని జయప్రకాష్ నారాయణ నగర్ కాలనీలోని సమస్కృతి పాఠశాలలో విద్యార్థులతో నిర్వహించిన సంక్రాంతి సంబురాలను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు. సంక్రాంతి పండగను పురస్కరించుకుని విద్యార్థులు రంగల వల్లులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దుల ఆటలు, కోడి పందాలు, బొమ్మల కొలువులు, పాడి పంటలు, తదితర అంశాలపై సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. మన సాంస్కృతిక, సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం నేటి పౌరులపై ఎంతైనా ఉందని కార్పొరేటర్ శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సురేష్ బాబు ,ప్రధానోపాధ్యాయురాలు,ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పవిత్రమైన జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం నుండి వజ్రాల్లాంటి పోలీసులు వస్తారు: జిల్లా ఎస్పి నంద్యాల కోటిరెడ్డి



వికారాబాద్ బ్యూరో 08 జనవరి ప్రజా పాలన : పవిత్రమైన జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రం నుండి వజ్రాల్లాంటి పోలీసులు ఉద్భవిస్తారని జిల్లా పోలీస్ అధికారి నంద్యాల కోటి రెడ్డి కొనియాడారు. శనివారం జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా శిక్షణ కేంద్రంలో తరగతి గదులు పరేడ్ గ్రౌండ్ ను పరిశీలించామని పేర్కొన్నారు. శిక్షణ సిబ్బందితో మాట్లాడుతూ శిక్షణ కేంద్రం నుండే రాష్ట్రానికి వజ్రాల్లాంటి సిబ్బంది వస్తారని గుర్తు చేశారు. పోలీస్ వ్యవస్థ క్రమశిక్షణకు మారుపేరని స్పష్టం చేశారు. పరేడ్ గ్రౌండ్ పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు విధులు నిర్వహించే సిబ్బంది శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని హితవు పలికారు సిబ్బంది యొక్క సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించే ఈ విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎం ఏ రషీద్ డిటిసి అదనపు ఎస్పి అశ్వక్ డి టి సి డి ఎస్ పి విజయ్ కుమార్ ఆర్ ఆర్ జె ఆర్ డి ఎస్ పి సత్యనారాయణ ఎస్బిఐ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు డి సిటీ ఇన్స్పెక్టర్ మల్లేశం ఆర్ఐ అచ్యుతరావు ఎస్సైలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండు పడక గదుల నిర్మాణం పనులను తనిఖీ చేసిన మెప్మా అధికారులు



హైదరాబాద్ 8 జనవరి ప్రజాపాలన ప్రతినిధి: రెండు పడక గదుల నిర్మాణం పనులను తనిఖీ చేసిన మెప్మా అధికారులు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో జోగిపేట నగర పంచాయతీ వడ్డెర హమాలీ కాలనీలో పూర్తి అయిన రెండు పడక గదుల ఇల్ల నిర్మాణం పనులను శనివారం నాడు హైదరాబాద్ నుండి వచ్చిన మెప్మా థర్డ్ పార్టీ అధికారులు ఏ.మురలీధరరావు మరియు రాజశేఖర్ ల బృందం ఇంటి పనుల నాణ్యత ప్రమాణాలను తనిఖీ చేశారు. వీరి వెంట సంబంధిత అధికారులు ఆందోల్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంజయ్య తాల్క,ఆందోల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రావూరి రామారావు, అసిస్టెంట్ ఇంజనీర్ టి.మొగులయ్య మరియు సంబంధిత కాంట్రాక్టరు తదితరులు సిబ్బంది వెంట ఉన్నారు.

## భారీ నిషేధిత గుట్కా పాకెట్లు స్వాధీనం:జిల్లా టాస్కోర్స్ పోలీసులు



వికారాబాద్ బ్యూరో 08 జనవరి ప్రజా పాలన : శనివారం తెల్లవారు జామున పాత తాండూర్ కు చెందిన వ్యక్తి కర్ణాటక రాష్ట్రం నుండి తన కారులో ప్రభుత్వ నిషేధిత గుట్కా పాకెట్లను తాండూరుకు తీసుకొస్తున్నాడని పక్కా సమాచారం మేరకు గట్టి కాపలాకాశామని జిల్లా టాస్కోర్స్ పోలీసులు అన్నారు. పెద్దేముల్ మండలంలోని గాజీపూర్ దగ్గరలో గల పెట్రోల్ బంకు సమీపంలో వికారాబాద్ జిల్లా టాస్కోర్స్ పోలీసులు అడ్డుకొని కారుని తనిఖీ చేయగా 1,83,215 రూపాయల విలువ గల 1,11,840 గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని స్థానిక పెద్దేముల్ పోలీస్ లకు అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు.

## వనమా రాఘవ ను కఠినంగా శిక్షించండి


**మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా కిషోర్**



మధిర జనవరి 8 ప్రజా పాలన ప్రతినిధి : మధిరమున్సిపల్ పరిధిలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల అధ్యక్షుడు లిసూరంశెట్టి కిషోర్‌లి మధిర పట్టణ అధ్యక్షుడు లిమిరియాల వెంకటరమణ గుప్తాలి అధ్యక్షతన పత్రికా విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో వారు మాట్లాడుతూపాల్వంచ లో రాఘవ అరాచకాలకు తాళలేక ఆత్మహత్య చేసుకున్న రామకృష్ణ కుటుంబం ఘటన కారణమైన వనమా రాఘవ కేస్ ను ప్రత్యేక కేసుగా తీసుకొని ఇలాంటి కీచకుడిని బయట తిరగకుండా కఠినంగా శిక్షించాలని అన్నారు. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగూడెంలో రాఘవ అరాచకాలు పెరిగిపోయాయి. రాఘవ అరాచకాలకు పోలీసులు అడ్డుకట్ట వేసి ఉంటే రామకృష్ణ కుటుంబం బతికి ఉండేది. రాఘవ అరాచకాలపై ఇప్పటికి ఏడు కేసులు ఉన్నాయి. వీటి పై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం చూపిన పక్షపాత ధోరణి వల్ల రామకృష్ణ కుటుంబం బలైంది అధికార మదం తో విర్రవీగుతూ ప్రజల మాన, ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న మానవ మృగం వనమా రాఘవ ను కఠినంగా శిక్షించాలి అని అన్నారు.. ఈ కార్యక్రమంలో లో మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లితూమాటి నవీన్ రెడ్డిలి మధిర మున్సిపల్ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరరావు మధిర మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు లిఅద్దంకి రవికుమార్‌లి, మధిర పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు లిషేక్ జహంగీర్‌లి, మధిర పట్టణ %ంషె% సెల్ అధ్యక్షుడు లిగద్దల లాలయ్యా, కాంగ్రెస్ నాయకులు లిమువ్వ వెంకయ్య బాబు, కోట డేవిడ్, జాకీర్ హుస్సేన్, ప్రదీప్, ఆవుల కిరణ్, మైలవరపు చక్రి, ఆదిమూలం శ్రీనివాసరావులి మొదలగు వారు పాల్గొన్నారు

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా.. జరభద్రం

## అప్రమత్తంగా ఉండాలంటున్న పోలీసులు





శేరిలింగంపల్లి -ప్రజా పాలన : సైబరాబాద్ కదలికలపై సమాచారం అందించాలి కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర , ఐపీఎస్ సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర , ఐపీఎస్., అన్నారు.'సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని,ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నాం. ఈ విషయంలో సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని సీపీ ప్రజలకు పలు సూచనలు చేశారు. సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు. సైబరాబాద్ కమీషనరేట్లో పోలీసులు నిఘానేత్రం కింద ప్రజలు, కార్పొరేట్ కంపెనీల సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను ఛేదించారు. ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలి.పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. విలువైన వస్తువుల సమాచారాన్ని ఇతరులకు చెప్పకూడదు. ఆరుబయట వాహనాలకు హాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలి. వాచ్ మెన్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి. బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్ "ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివిలు ఆన్లైన్ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వెలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం. ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ గోద్రెజ్ హై సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిది. తాళం వేయడం కంటే గోద్రెజ్ డోర్ లాక్ చేయడం వల్ల ఇంట్లో మనుషులు ఉన్నారా? లేరా? అనేది తెలియదు. సొంత ఇల్లు అయినట్లయితే ఇంటి ప్రధాన ద్వారానికి గ్రిల్స్ అమర్చుకోవడం ద్వారా రెండంచెల భద్రతనిస్తుంది. ఇంట్లో, ఇంటి బయట మోషన్ సెన్సర్ లను ఉపయోగించడం మంచిది. ఇంటి బయట మోషన్ సెన్సర్ లైట్లను ఉపయోగించండి. ఇవి చీకటి ఉన్నప్పుడు మాత్రమే పని చేస్తాయి. సెన్సార్లు పరిసరాల్లో ఏదైనా కదలిక గుర్తించగానే లైట్ వెలుగుతుంది. సాధారణంగా సరైన భద్రతా ప్రమాణాలు పాటించని ఇండ్లు, చీకటి ప్రదేశం, పాత గ్రిల్స్, బలహీనమైన తాళాలు ఉన్న ఇండ్లలో దొంగలు పడే అవకశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రజలు తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటుకు సహకరించాలి. పోలీసు స్టేషన్ నెంబర్, వీధుల్లో వచ్చే బీట్ కానిస్టేబుల్ నెంబర్ దగ్గర పెట్టుకోవాలి. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం.అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి. రాత్రి సమయంలో కొత్తవారు ఎవరైనా వచ్చినా వారి వివరాలు తెలుసుకుని రిజిస్టర్‌లో నమోదు చేసుకోవడం మంచిదని అపార్టుమెంట్ వాచ్‌మెన్‌లకు తెలపాలి. ఎప్పుడు కూడా స్థానిక పోలీసు స్టేషన్ నెంబర్ దగ్గరుంచుకోవడం మంచిది. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలి. ఈ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 94906 17444 కు సమాచారం ఇవ్వాలి. సైబరాబాద్ పోలీస్ కమీషనర్ కార్యాలయం..


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## లక్ష్మి పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నదానం



మధిర జనవరి 8 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధి వర్తక సంఘంలో వెంకటేశ్వర స్వామి దేవాలయంలో లో దాతల సహకారంతో ఏర్పాటుచేసిన అన్నదానాన్ని నిర్వాహకులు స్వామి సతీష్ అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ ప్రతి శనివారం జరిగే అన్నదాన కార్యక్రమం భాగంగా దాతల సహకారంతో ఈ అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారుప్రారంభించారుఅనంతరం నగర మున్సిపాలిటీ పరిధిలో బంజారాలు కాలనీ: శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం బంజారా కాలనీ మధిర ఈరోజు అన్నదానం దాతలు కళ్యాణపు పుల్లారావు ధర్మపత్ని లక్ష్మి చీది రాల కృష్ణమూర్తి ధర్మపత్ని జ్యోతి చలువాది ఝాన్సీ రాణి జ్ఞాపకార్థం భర్త ధర్మారావు ఆర్థిక సాయం తో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని దేవాలయ అధ్యక్షులు గొండేల ముత్తయ్య ప్రారంభించారు అనంతరం ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతి శనివారం అన్నదాన అన్నం గోవిందం జరుగుతుందని అన్న గోవిందం లో భాగంగా దాతల సహకారం అభినందనీయమని అనంతరం ఆ వెంకటేశ్వర స్వామి కృపకు పాత్రులు కావాలని వారి కుటుంబం నిండు నూరేళ్లు ఉండాలని వారు తెలిపారుఈ కార్యక్రమంలో కటకం నరసింహారావు గడ్డం జ్యోతి ఆవుల శ్రీనివాసరావు తాళ్లూరి కృష్ణ సూరి పాల్గొన్నారు.



## రవీంద్ర ప్లే స్కూల్ లో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు




జగిత్యాల, జనవరి 08 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల పట్టణంలో స్థానిక రవీంద్ర ప్లే స్కూల్ లో శనివారం రోజు ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు హరిదాసు గంగిరెద్దుల వేషధారణలో ఆహూతులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రంగవల్లులతో అలంకరించి నృత్యాలు చేశారు. నేటి నుండి విద్యార్థులకు ప్రభుత్వము సెలవులు ప్రకటించగా సెలవులలో విద్యార్థులంతా ఇంటివద్దనే ఉంటూ కరోనా మహమ్మారి దరిచేరకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పాఠశాల నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు కె.సుమన్ రావు మరియు డైరెక్టర్స్ బి.శ్రీధర్ రావు, బి.హరి చరణ్ రావు, జే.మౌనిక రావు, కె.కిషన్, జె.రాజు తో పాటు పోషకులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 50 లక్షల రూపాయల వ్యయంతో పాఠశాల భవనం ప్రారంభం



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి : తాండూర్ నియోజకవర్గంలోని ఇద్దరు గ్రామంలో 50 లక్షల రూపాయల వ్యయంతో పాఠశాల భవనం తాండూరు శాసనసభ్యులు పైలట్ రోహిత్ రెడ్డి శుక్రవారం రాత్రి ప్రారంభించారు అనంతరం గ్రామంలో గల సిసి రోడ్డు పనులు 20 లక్షల సుమారు రూపాయల విలువైన పనులను ప్రారంభించారు తాండూర్ నియోజకవర్గంలో ఆయన విస్తృతంగా పర్యటించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరారెడ్డి సంబంధిత డి ఈ రాజు టిఆర్ఎస్ నాయకులు నరసింహారెడ్డి బాబు బషీరాబాద్ మండలంలోని టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు నిర్మాణ పనులతోనే పల్లె ప్రాంతాల అభివృద్ధి చెందుతాయని వారు తెలిపారు.

## దండుగన్న వ్యవసాయమే నేడు పండుగ

### సర్పంచ్ విజయలక్ష్మి రాచయ్య






వికారాబాద్ బ్యూరో 09 జనవరి ప్రజాపాలన : దండుగన్న వ్యవసాయమే నేడు పండుగ వాతావరణాన్ని తలపిస్తుందని కోటమర్పల్లి సర్పంచ్ విజయలక్ష్మి రాచయ్య కొనియాడారు. శనివారం మర్పల్లి మండల పరిధిలోని కోటమర్పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి రాచయ్య అధ్యక్షతన గ్రామ రైతుబంధు అధ్యక్షుడు శ్రీశైలం, గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తహసీన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమ సారథి సిఎం కేసీఆర్ వ్యవసాయం, సాగునీరు, విద్యచ్ఛక్తి రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. రాష్ట్ర బడ్జెట్ నుండి వేల కోట్ల రూపాయలను రైతుల రుణమాఫీ, రైతుబంధు, రైతుబీమా, రైతువేదికల నిర్మాణానికి కేటాయించిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదని పేర్కొన్నారు. మిషన్ కాకతీయ ప్రాజెక్టులో భాగంగా గొలుసు చెరువుల పునరుద్ధరణ, పూడికతీతతో భూగర్భజలాలు పెరిగాయని స్పష్టం చేశారు. రైతును రాజుగా చూడాలన్న లక్ష్యంతో ఎరువులపై సబ్సిడీ, మద్దతు ధరనివ్వడం, రైతుల సంక్షేమానికి సిఎం అహర్నిశలు కృషి చేస్తున్నారని వివరించారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా 24 గంటల పాటు ఉచితంగా కరెంట్ ఇస్తున్న దాఖలాలు లేవని ఉద్ఘాటించారు. ప్రకృతి ప్రసాదించిన జీవనదుల సాఫల్యమే పంట దిగుబడుల ఫలితమన్నారు. కోట మర్పల్లి గ్రామంలో సుమారు 650 మంది రైతులకు రెండు విడతల్లో మొత్తం 3 కోట్ల రూపాయలు తెలంగాణ ప్రభుత్వం రైతులకు రైతుబంధు అందజేసిందని తెలిపారు. కోట మర్పల్లి రైతుల తరపున ముఖ్యమంత్రి కేసీఆర్ కు, వికారాబాద్ శాసన సభ్యులు డాక్టర్ మెతుకు ఆనంద్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ అవుజిగారి అనంత్ రెడ్డి, మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాచయ్య, వార్డు మెంబర్ జైహింద్ రెడ్డి, మోహన్ రెడ్డి మాదిరెడ్డి, ఏఎన్ఎం నిర్మల, ఏఈఓ మాధవి, విఓఏ లు నర్సింహా, వినోద, ఆశావర్కర్లు కిష్టమ్మ, లావణ్య, గ్రామ టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాజు, బాలరాజ్, పాండు, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి డివిజన్ కాలనీలలో పాదయాత్ర చేసి సమస్యలు తెలుసుకుంటున్న ప్రభుత్వ విప్ గాంధీ



శేరిలింగంపల్లి- ప్రజాపాలన :గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గులమోహర్ కాలనీ ,డాక్టర్ కాలనీ , డైమండ్ ఓక్ అపార్ట్మెంట్ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ లలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల పై జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారుల తో కలిసి పాదయాత్ర చేసిన ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ . మాట్లాడుతూ. గులమోహర్ కాలనీ ,డాక్టర్ కాలనీ , డైమండ్ ఓక్ అపార్ట్మెంట్స్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ వాసులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ,సమస్యలను పరిగణలోకి తీసుకోని ,వారి విజ్ఞప్తి మేరకు ఈ రోజు కాలనీ లో పాదయాత్ర చేపట్టడం జరిగినది అని, ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని, సంతులిత , సమగ్ర అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామని గాంధీ పేర్కొన్నారు.అదేవిధంగా గులమోహర్ కాలనీ డైమండ్ ఓక్ అపార్ట్మెంట్ మధ్య నెలకొన్న డ్రైనేజి ఔట్ లెట్ సమస్యను పరిష్కరించడానికి డైమండ్ ఓక్ అపార్ట్మెంట్ వాసులను ఎమ్మెల్యే గాంధీ విజ్ఞప్తి చేసి అండర్ డ్రైనేజి పైప్ లైన్ వేయడానికి అవకాశం కలిపించాలని మెప్పించడం జరిగినది. అపార్ట్మెంట్ వాసులు సుముఖత వ్యక్తం చేశారు.దీని ద్వారా డ్రైనేజి ఔట్ లెట్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది అని పేర్కొన్నారు. అదేవిధంగా డాక్టర్ కాలనీ లో నిర్మిస్తున్న వరద నీటి కాల్వ నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టాలని మరియు కాలనీలలో క్షేత్ర స్థాయిలో స్వయంగా పర్యటించి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు,అక్కడికి అక్కడే కొన్ని సమస్యలను పరిష్కరించడం జరిగినది.అదేవిధంగా కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తానని మరియు . ముఖ్యంగా డ్రైనేజి, మంచి నీరు , రోడ్లు , వీధి దీపాలు, ఎలక్ట్రికల్ సంభందిత సమస్యలను కాలనీ వాసులు ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకరావడం జరిగింది అని.సమస్యలపై ప్రభుత్వ విప్ గాంధీ సానుకూలంగా స్పందించి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, డ్రైనేజీ, రోడ్లు, మంచి నీరు,విద్యుత్ దీపాలు వంటి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని . కాలనీ వాసులు అందరూ కలిసి కాలనీ అభివృద్ధి లో భాగస్వాములు కావాలని, కాలనీ వాసులందరి సమిష్టి కృషి తో ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దుతామని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ప్రభుత్వ విప్ గాంధీ గారు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ ఎంసీ ఈఈ శ్రీనివాస్, ఎఈ సునీల్, వర్క్ ఇన్స్పెక్టర్ జగదీష్ మరియు శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు మారబోయిన రాజు యాదవ్ , మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , తెరాస నాయకులు పోడుగు రాం బాబు, కృష్ణ యాదవ్, శ్రీనివాస్ , శ్రీకాంత్ రెడ్డి, కోటేశ్వరరావు ,అరుణ మరియు గులమోహర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు గులమోహర్ కాలనీ ప్రెసిడెంట్ షేక్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## బాధ

చిన్నప్పుడు ప్రైమరీ స్కూల్ దాకా పాఠశాలలో, ఇంట్లో చదువుకోకపోతే రకరకాల శిక్షలు వేసే వాళ్లు. కింద ముళ్ళకంప పెట్టి కాళ్లు తాళ్లతో కట్టి దూలం నుండి తలకిందులుగా వేలాడేసి పైకి కిందికి గుంజుతూ కోదండం ఎక్కించే వారు. భయంతో బాగా ఏడ్చేవాళ్లు. తొడపాశం పెట్టే వాళ్లు. తొడపాశం శిక్ష పైకి కనిపించని చిత్రహింస. నెత్తిమీద వేళ్ళతో ముట్టికాయలు, టొంగలు పొడిచే వాళ్లు. కళ్లు బైర్లు కమ్మేవి. చెవుల్లో రాళ్లు పెట్టి వత్తే వాళ్లు. చెంపలు పీకే వాళ్లు. అరచేతులపై చింతబరిగెలతో, వెదురు బరిగెలతో ఇష్టమున్నంత బలంగా కొట్టే వాళ్లు. చేతుల మట్టల మీద కూడా కొట్టే వాళ్లు. చదువుకోవాలని కొట్టే వాళ్లో, చదువు మానేయాలని కొట్టే వాళ్లో తెలియదు.

స్కూల్లో చిన్న తప్పులకు పెద్ద శిక్షలు వేయడం వల్ల ఎందరో చదువు మానేశారు. రాజనర్సయ్య నోట్సు రాయలేదని, అలిశెట్టి మహారాజు సారు అతని చేతుల మీద, మట్టల మీద లాఠీతో తీవ్రంగా కొట్టాడు. ఆ రాత్రి జ్వరం వచ్చింది. చేతులు పూరీల్లా రెండు పొరలూ ఉబ్బిపోయాయి. వేళ్ళు కదిలిస్తే భగభగమంటలు. ఆ చేతులు చూపిస్తూ ఇంత ల్యాత చేతులమీద యింతింత దెబ్బలు ఎట్ల కొట్టబుద్ధయింది సారూ, మీ సదువుకో దండం – నీకో దండం. వానికి చేతులు లేకుండ చేస్తే ఏం చేసుకుని బతుకుతడు సారూ! అంటూ భోరుభోరున ఏడ్చాడు వాళ్ళ నాయిన మ్యానపురి రాయబోసు.

ప్రైమరీ స్కూల్లో చేరినవాళ్లలో సగంమంది అయిదో తరగతి దాటకముందే చదువు మానేశారు. అందులో మా అన్న, బూస పెద్దలింగన్న, చిన్న లింగన్న, ఉప్పులంచ రాములు, తదితరులు ఎందరో తమ చదువులు ఆపేసి తండ్రి కులవృత్తి చేయమని చేసే హింసలు భరించలేక పారిపోయి తమ జీవితాలను అర్ధాంతరంగా అభివృద్ధిలేని జీవితాలుగా మారిపోవడానికి కారకులయ్యారు. మా అన్న జీవితం గుర్తొచ్చినప్పుడల్లా టీచర్ల మీద ఎనలేని కోపం, కసి కలిగేది.

నాలుగో తరగతిలో మ్యానపురి రాజనర్సయ్యకు ఒంటికాలు పరుగు పందెంలో మొదటి బహుమతి వచ్చింది. ఆ సంతోషంతో రెండు, మూడు రోజులు ఒంటి కాలుతోనే దుముకుతూ నడిచేవాడు. మ్యానపురి రాజనర్సయ్య తల్లి చిన్నతమ్ముని కన్నాక బాలింత రోగం అని పిలిచే ధనుర్వాతంతో చనిపోయింది. పిల్లవాడు కూడా చనిపోయాడు. ఏడాదిన్నర తమ్ముడిని పొలాసకు పిల్లలు లేని వారికి పెంపకం ఇచ్చారు. చిన్నప్పటి నుండి రాజనర్సయ్య, అతని తమ్ముడు ఆనందం ఇల్లు ఊడ్చుకోవడం, వంట చేసుకోవడం అన్నీ వాళ్లే చేసుకునేవాళ్లు. వాళ్ల నాన్న బట్టల మూట భుజాన వేసుకొని మా తాత లాగా ఊర్లు తిరిగే వాడు. పిల్లలు వండింది తినేవాడు.

మేము అరెయ్, తొరెయ్ అని పిలుచుకొనే స్నేహితులు కొందరే. రాజనర్సయ్య, ఉప్పులంచ శంకర్, అలిశెట్టి రాజమురళి, గోపాల కిషన్...., గుండేటి రాజనర్సయ్య, ఆర్.గంగాధర్, సిహెచ్.రాజన్న తదితరులం కొద్దిమందిమే.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## ఆసుపత్రిలో వున్న ఖాళీలను బర్తి చేయండి

**బిజేవైఎం మండల అధ్యక్షుడు ముడుగు ప్రవీణ్**



జన్నారం రూరల్ జనవరి 8 ప్రజాపాలన: -మండల ప్రాథమిక ఆసుపత్రిలో సిబ్బందిని కొరత వల్ల రోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు, కాబట్టి వేంటనే ఖాళీలను బర్తి చేయాలని యూవమ్మోర్చ మండల అధ్యక్షుడు ముడుగు ప్రవీణ్ డిమాండ్ చేశారు. , శనివారం స్థానిక ప్రజాపాలన విలేకరులుతో మాట్లాడుతూ ఈ మండలానికి 29 గ్రామ పంచాయతీల ప్రజలే కాకుండా కడెం మండలం గాని దాస్తురాబాద్ మండలం గాని ఉట్నూరు మండలం వైపు ఉండుపూర్ ఎక్కువ మంది గిరిజనులు గిరీజేతాలు వచ్చే అవకాశం వుంది కాబట్టి రద్దీ ఎక్కువగా వుంటుంది, దీనితో ప్రస్తుతం ఉన్న సిబ్బంది సరిపోవడం లేదు తొందరగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీలను బర్తి చేయాలని బిజేవైఎం యూవమ్మోర్చ మండల అద్యక్షుడు ముడుగు ప్రవీణ్ అన్నాడు. అదే విషయములో ప్రభుత్వం స్తాందించకాపోతే యూవమ్మోర్చ అదర్యంలో జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున దర్నా చేపాడుతామని హేచ్చారించారు, ఈ కార్యక్రమంలో మహేష్, అంజీ,గంగాధర్, అజయ్ పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరణ




మంచిర్యాల బ్యూరో, జనవరి08, ప్రజాపాలన. : వాసవి క్లబ్ మంచిర్యాల ఆధ్వర్యంలో 2022 నూతన సంవత్సర కాల సూచిక ఆవిష్కరణను వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా చేపట్టడం జరిగింది . వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షులు కటకం హరీష్, ముక్తా శ్రీనివాస్ లాంఛనంగా వాసవి క్లబ్ క్యాలెండర్ ఆవిష్కరించారు. వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆలయ అర్చకులు బాలకృష్ణ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు . అనంతరం క్యాలెండర్ ను ఆవిష్కరించి అతిథులు మాట్లాడుతూ ఈ సంవత్సరం వాసవి క్లబ్ మరిన్ని మంచి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు .ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు కేశెట్టి వంశీకృష్ణ , కార్యదర్శి నలుమాసు ప్రవీణ్ , వనితా క్లబ్ అధ్యక్షురాలు గౌరిశెట్టి ధనలక్ష్మి, యూత్ క్లబ్ అధ్యక్షులు మల్యాల యోగేశ్వర్ , అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ లు , సిరిపురం శ్రీనివాస్, కొండ చంద్రశేఖర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు , అంతర్జాతీయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దొంతుల ముఖేష్, రీజన్ చైర్మన్ పుత్తూరి రమేష్ , జోన్ చైర్మన్ కాచం సతీష్, జిల్లా అధికారులు అక్కినపల్లి రవీందర్, అప్పాల శ్రీధర్, రీజన్ కార్యదర్శి నాగిశెట్టి శ్రీనివాస్ , జిల్లా వైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి చిలువేరు శ్రీనివాస్, యువజన సంఘం అధ్యక్షుడు కంభంపాటి కమలాకర్, వాసవియూత్ క్లబ్ కార్యదర్శి బోనగిరి సాయి , నాయకులు గోలి రాము, ఎర్రం వెంకటేష్, నలుమాసు రమేష్, కొత్త కృష్ణ, మోటూరి సంపత్ , పల్లా కిరణ్ కుమార్, తాటిపెల్లి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు ఆర్ధిక సహాయం అందించిన బంటీ యూత్ ఫోర్స్ సభ్యులు



ఇబ్రహీంపట్నం జనవరి 8ప్రజాపాలన ప్రతినిధి : ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని పాత బస్టాప్ దగ్గర్లో శుక్రవారం జరిగిన అగ్నిప్రమాదం లో పూర్తిగా ఇల్లు దగ్ధం అయిన బాధితులు మడుపోజు ఓంకారం కలిసి రూ.10,000 ఆర్థిక సహాయం అందించిన బంటీ యూత్ ఫోర్స్ సభ్యులు,తెరాస యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జెర్కోని రాజు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రజలకు బంటీ యూత్ ఫోర్స్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో బంటీ యూత్ ఫోర్స్ సభ్యులు మైలారం విజయ్ రజక్,ముత్యాల వినోద్, దయ చారి,విక్రమ్ చారి,వీరేష్,సొప్పరి కర్ణాకర్,కొంద్రు మహేష్, కొంకని విజయ్,చెనమోని శివ,నవీన్,పవన్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించిన సర్పంచ్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి



ఇబ్రహీంపట్నం జనవరి తేది 8ప్రజాపాలన ప్రతినిధి :శనివారంరోజు ఇబ్రహింపట్నం మండల పరిధిలో రాయపోల్ గ్రామంలో సంక్రాంతి సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, రాయపోలు గ్రామంలో యువతకు క్రీడల పైన అవగాహన కల్పించేందుకు ఈ టోర్నమెంట్ ఉద్దేశం ప్రతి ఒక క్రీడాకారుడు నైపుణ్యత పొంది రాయపోల్ గ్రామానికి మంచి పేరు తెచ్చిపెట్టాల అని ప్రతి ఒక్క క్రీడాకారుణి కోరారు. క్రీడాకారుడు ప్రతిమను కడప చాలంటూ తెలియజేశారు. %రాూ% ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీ ప్రారంభించిన సర్పంచ్ గంగిరెడ్డి బల్వంత్ రెడ్డి మరియు ఉప సర్పంచ్ అర్చన బాలరాజ్, ఎంపీటీసీ 1అర్చన శ్రీశైలం, ఎంపిటిసి 2 గంగిరెడ్డి జ్యోతి భాస్కర్ రెడ్డి,మరియు , వార్డ్ నెంబర్లు, కోఆప్షన్ నెంబర్లు , సింగల్ విండో వైస్ చైర్మన్ ఈశ్వర్, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, పాల్గొన్నారు.

## అంబారుపేట గ్రామంలో గ్రామ పెద్దలు, పొంగులేటి సైన్యం ఆధ్వర్యంలో ఘనంగా ఇరుముడి కార్యక్రమం ముఖ్యఅతిథి కోటా రాంబాబు



మధిర జనవరి 8 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో అంబర్పేట గ్రామం లో స్వామి అయ్యప్ప ఇరుముడి మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్న టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు . మధిర మున్సిపాలిటీ పరిధిలో అంబారుపేట గ్రామంలో గ్రామ పెద్దలు, పొంగులేటి సైన్యం ఆధ్వర్యంలో జరుగుతున్న అయ్యప్పస్వాముల ఇరుముడి కార్యక్రమానికి టీఆరెఎస్ పార్టీ జిల్లా నాయకులు లిడా.కోట రాంబాబులి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు ఈ సందర్భంగా డా.కోట రాంబాబు కి స్వాములు తీర్థప్రసాదాలు అందచేసి శాలువాతో సత్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కోటా రాంబాబు మాట్లాడుతూ అంబర్ పేట గ్రామ ప్రజలకు స్వామి అయ్యప్ప మాల దారులకు మహోత్సవానికి నన్ను ముఖ్యఅతిథిగా పిలిచి స్వామి అయ్యప్ప దీవెనలు కృపకు పాత్రులై స్వామి దీవెనలు ఉండాలని వారు కోరారు స్వాములకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ అందరూ ఆ స్వామి దీవెనలు ఉండాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూరయ్య , కర్నాటి శ్రీను , అయ్యప్ప స్వాములు అక్కినపల్లి నాగేశ్వరరావు , గురుస్వామి , చంద్రయ్య , తుపాకుల శ్రీను , చంద్రశేఖర్ మరియు గ్రామ పెద్దలు మరియు నాగరాజు , రమేష్ , రత్నబాబు తదితరులు పాల్గొన్నారు..

# వనమా రాఘవును వెంటనే ఉరి తీయాలి

**కోరుట్ల బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ మడవేని నరేష్ డిమాండ్**



కోరుట్ల, జనవరి 08 (ప్రజాపాలన ప్రతినిధి): పాల్వంచ కిచకుడు స్థానిక ఎమ్మెల్యే తనయుడు వనమా రఘువేందర్ కు కఠిన శిక్ష అమలు చేయాలనీ దిశ హంతకులకు వేసిన శిక్ష అమలు చేయాలనీ కోరుట్ల బీజెపీ మున్సిపల్ కౌన్సిలర్ మాడవెని నరేష్ డిమాండ్ చేశారు.ఎన్నో కుటుంబాల ని బ్లాక్ మెయిల్ చేస్తూ ఆడవారిని చిత్రహింసలు పెడుతూ ఎందరో ప్రాణాలు బలిగొన్నడు,టీఆరెస్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు కుమారుడు వనమా రాఘవేందర్ రావు బారిన పడి,వాళ్ల దుర్మార్గన్ని భరించలేక నాగరామకృష్ణ మరియు అతని కుటుంబసభ్యులు నల్గురు ఆత్మ హత్య కు పాల్పడ్డరని టిఆర్ఎస్ ఎమ్మెల్యే కుమారుడు వనమా రాఘవ వల్ల రామకృష్ణ కుటుంబము బలైపోయింది.ఎమ్మెల్యే కొడుకు వనమా రాఘవు ని వెంటనే ఉరి తీయాలి లేదా నడిరోడ్డు మీద ఎన్ కౌ%శీ%టర్ చేయాలని మడవేణి నరేష్ డిమాండ్ చేశారు.

## మాదారం చంద్రయ్యగారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి- ప్రజా పాలన :షాబాద్ మండల్,జనవరి 8 లక్ష్మారావుగూడ గ్రామంలో "భేరి ఫిలిం కార్పొరేషన్" వారి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ నేపథ్యంపై నూతన నటీనటులతో పాట చిత్రీకరణ జరుగుతోందని తెలిపారు నిర్మాత భేరి రామచందర్ యాదవ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు అన్నివిధాలా సహకరించిన మాధారం చంద్రయ్య ,మాదారం నర్సింలు, ఆర్లగూడెం భాస్కర్ రెడ్డి, మందుముల మహేందర్ మరియు గ్రామ ప్రజలకు భేరి ఫిలిం కార్పొరేషన్ చిత్ర బృందం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పాటకి దర్శకత్వం నాగమధురామకృష్ణ, కెమెరామెన్ కేశం శివ యాదవ్, లైటింగ్ నిర్మల్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.అలాగే గ్రామీణ ప్రాంతంలో పాట చిత్రీకరణ జరగడం వలన మాకు ఎంతో సంతోషంగా అనిపించిందని అన్నారు.త్వరలో ఈ పాట "భేరి ఫిలిం కార్పొరేషన్" యూట్యూబ్ ఛానల్లో విడుదల కాబోతుంది. ఆయన తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో నారాయణ్ ఖేడ్ పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్



హైదరాబాద్ 7 జనవరి ప్రజాపాలన ప్రతినిధి: రోడ్డు ప్రమాదంలో నారాయణ్ ఖేడ్ పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర రెడ్డి. సంగారెడ్డి జిల్లా లో శుక్రవారం నాడు నారాయణ్ ఖేడ్ నుండి నిజాంపేట కు వెల్లే రహదారి పైన మేగ్యానాయక్ తాండా సమీపంలో రహదారి పై కందిపంట నూర్పిడి తో ద్విచక్ర వాహనం పై వెలుగుతున్న పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్ రెడ్డి వాహనం పై నుండి కింద పడిపోయాడు. తలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే నారాయణ్ ఖేడ్ ప్రభుత్వ దవాఖానా కు అంబులెన్స్ లో తీసుకొని వెల్లడం జరిగింది. నారాయణ్ ఖేడ్ ప్రభుత్వ దవాఖానా లో క్షతగాత్రునికి ప్రథమ చికిత్స చేశారు. తలకు బలమైన గాయం అవడంతో రక్తం అరికట్టలేమని వైద్య అధికారి జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ సంగారెడ్డి కి రెఫెర్ చేయడం జరిగిందన్నారు. హైదరాబాద్ లో ని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సపొందుతతున్నారు. ప్రస్తుతం పరిస్థితి విషమంగా ఉందని సమాచారం. రోడ్డుపైన ఇష్టం వచ్చినట్టు పంట కళ్ళాలు వేయడంతో వాహన దారులకు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇలాంటి వాటిని అరికట్టాలని సంబంధిత పోలీస్ అధికారులను ప్రజలు కోరుకుంటున్నారు.

## బాల ఏసు ఉన్నత పాఠశాల దేవరుప్పల లో ముమ్మరంగా టీకాలు



హైదరాబాద్ 7 జనవరి ప్రజాపాలన ప్రతినిధి: బాల ఏసు ఉన్నత పాఠశాల లో పెద్ద ఎత్తున టీకాలు వేయడం జరిగిందన్నారు. దేవరుప్పల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బాల ఏసు ఉన్నత పాఠశాల లో విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం తో దాదాపు 170 మంది 15-18 సంవత్సరాల వయస్సు గల విద్యార్థినీ విద్యార్థులకు టీకాలు వేయడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యం దృష్ట్యా ముందు జాగ్రత్త గా కరోనా టీకాలు వేయించడం చాలా బావుందని డాక్టర్ కిషోర్ తాల్క తెలియజేశారు.పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రుల సహకారం తో బాల్ ఏసు ఉన్నత పాఠశాల లో టీకాలు పూర్తి చేయడం జరిగిందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు టీకా విషయం లో సహకరించి నందుకు వైద్య సిబ్బంది తరుపున దేవరుప్పల వైద్య అధికారి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యా సంస్థలకు జనవరి 8 వ తేదీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం సెలవులు ప్రకటించడం మూలంగా ఇంటి ఇంటికి తిరిగి అర్హతగల పిల్లలందరికీ వైద్య సిబ్బంది సహకారంతో టీకా లు వేసే కార్యక్రమం కొనసాగుతోందన్నారు. మాస్కు ధరించడం భౌతిక దూరం పాటించడం చేతులను ఎప్పటికప్పుడు శుభ్ర పరచు కోవడం వ్యక్తి గత శుభ్రత ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని వైద్య అధికారి సూచించారు.

## వ్యాక్సిన్ ప్రతి ఒక్కరు వేయించుకోవాలి



ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 7 ప్రజా పాలన ప్రతినిధి : కరోణ వైరస్ వ్యాప్తి పై అప్రమత్తంగా ఉండాలని ఏబీవీపీ రంగారెడ్డి జిల్లా ఎస్ ఎఫ్ డి కన్వీనర్ సందీప్ గౌడ్ మాట్లాడుతూ . శుక్రవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ 15 నుంచి 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరు కూడా వ్యాక్సిన్ వేయించుకోవాలి విద్యార్థులు వ్యాక్సిన్ వేసుకునే విధంగా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలన్నారు. కరోనా దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు కూడా మాస్కులు ధరించాలని చెప్పి ఆయన కోరారు.

## సిరిపురం గ్రామం దగ్గర రోడ్డు ప్రమాదంలో గాయాలు



మధిర జనవరి 8 ప్రజా పాలన ప్రతినిధిమధిర మండలం సిరిపురం గ్రామం వద్ద ఈరోజు ఎదురెదురుగా వస్తున్న బైక్ ఆటో ఢీకొనడంతో బైక్ మీద ప్రయాణిస్తున్న మువ్వ రామకోటేశ్వరరావు క కాలుకి గాయం అవడంతో స్థానికులు 108 కు సమాచారం ఇవ్వగా మధిర 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ లంక సురేష్ పైలెట్ నరసింహారావు సంఘటన స్థలాన్ని చేరుకొని రామ కోటేశ్వరరావు కి ప్రథమ చికిత్స అందించుకుంటూ మధిర ప్రభుత్వ హాస్పటల్ కు తీసుకు వెళ్లడం జరిగింది. మువ్వ రామకోటేశ్వరరావు కృష్ణాజిల్లా గంపలగూడెం మండలం రాజవరం గ్రామం.

## ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు


**ట్రెసా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్**



వికారాబాద్ బ్యూరో 08 జనవరి ప్రజాపాలన : వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపామని ట్రెసా ( తెలంగాణ రెవిన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రెసా సంఘంలోని ప్రతి ఉద్యోగి రాష్ట్రాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో కూడా ప్రతి ఒక్కరూ రెట్టింపు ఉత్సాహంతో పనులు చక్కబెడుతామని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి పథంలో దూసుకెళతామని భరోసా కల్పించారు. ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన వారు జిల్లా ట్రెసా అధ్యక్షుడు బోయిని క్రిష్ణయ్య ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది విజయేందర్ తదితరులు ఉన్నారు.



# మళ్లీ వాయిదా పడనున్న 'సర్కారు వారి పాట'..?




సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా పరశురామ్ పెట్లా దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం ''సర్కారు వారి పాట''. సమ్మర్ కానుకగా ఏప్రిల్ 1వ తేదీన ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అయితే చెప్పిన సమయానికి ఈ సినిమా విడుదల కాకపోవచ్చనే కామెంట్స్ ఇప్పుడు ఫిలిం సర్కిల్స్ లో వినిపిస్తున్నాయి. నిజానికి 'సర్కారు వారి పాట' చిత్రాన్ని సంక్రాంతి సందర్భంగా జనవరి 13న రిలీజ్ చేయాలని అనుకున్నారు. అయితే బాక్సాఫీస్ వద్ద ఆసక్తికరమైన పోటీ కోసం వాయిదా వేసుకున్నారు. వేసవిని టార్గెట్ గా పెట్టుకొని మెజారిటీ భాగం నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ సినిమా షూటింగ్ కు బ్రేక్ పడింది. మహేష్ బాబు మోకాలికి శస్త్రచికిత్స జరగడంతో కొన్ని విరామం ప్రకటించారు. అయితే ఇప్పుడు మహేష్ కరోనా బారిన పడ్డారు. దీని వల్ల సూపర్ స్టార్ ఇప్పుడప్పుడే బయటకు వచ్చే అవకాశాలు తక్కువ. ఎందుకంటే హెల్త్ విషయంలో అట్ మోస్ట్ కేర్ తీసుకునే మహేశ్.. ఇప్పుడు తనకే వైరస్ సోకడంతో బయటకు రావడానికి మినిమం రోజులు తీసుకునే అవకాశం ఉందని సమాచారం. అందులోనూ రోజురోజుకు దేశవ్యాప్తంగా కరోనా మరియు ఒమిక్రాన్ కేసులు పెరుగుతూ వస్తున్నాయి. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో ఆంక్షలు విధించారు. ఈ నేపథ్యంలో పలు సినిమాల షూటింగ్స్ కూడా వాయిదా వేసుకున్నారు. కరోనా థర్డ్ వేవ్ ఉధృతి ఇలానే కొనసాగితే 'సర్కారు వారి పాట' వంటి పెద్ద సినిమాల షూటింగ్ లకు ఇబ్బంది తప్పదు. ఇదే జరిగితే మరోసారి సినిమాలు పోస్ట్ పోన్ అవుతాయని అనుకోవచ్చు. ఒకవేళ 'సర్కారు వారి పాట' సినిమా చిత్రీకరణ పూర్తి చేసుకున్న రెడీ అయిన.. అదే సమయంలో 'ఆర్.ఆర్.ఆర్' రావాలని అనుకుంటే మరోసారి వెనక్కి వెళ్లే అవకాశం కూడా లేకపోలేదని టాక్ నడుస్తోంది. మరి రాబోయే రోజుల్లో ఏమి జరుగుతుందో చూడాలి. కాగా 'సర్కారు వారి పాట' చిత్రంలో మహేష్ బాబు సరసన కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తోంది. సముద్ర ఖని - ప్రకాష్ రాజ్ - వెన్నెల కిషోర్ - సుబ్బరాజు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎస్.ఎస్. థమన్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తుండగా.. ఆర్. మది సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ - 14 రీల్స్ ప్లస్ - జీఎంబీ ఎంటర్టైన్మెంట్స్ సంస్థలు భారీ బడ్జెట్ తో ఈ సినిమాని నిర్మిస్తున్నారు.

# 'ఊ అంటావా' వివాదంపై స్పందించిన దేవిశ్రీ..!



'పుష్ప: ది రైజ్' సినిమాలో 'ఊ అంటావా ఊఊ అంటావా' అనే ప్రత్యేక గీతం ఎంత హిట్ అయిందో తెలిసిందే. రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ కంపోజ్ చేసిన ట్యూన్ లో మంగ్లీ చెల్లెలు ఇంద్రావతి చౌహాన్ హస్కీ వాయిస్ తో వచ్చిన ఈ పాట శ్రోతలను విశేషంగా ఆకట్టుకుంది. ఇందులో స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు తన అందాలతో కనువిందు చేసింది. లేటెస్టుగా 'పుష్ప' పార్ట్-1 మూవీ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కాబడింది. థియేటర్లలో సినిమాని చూడని వారందరూ ఇప్పుడు ఓటీటీలో వీక్షిస్తున్నారు. ఈ క్రమంలో మేకర్స్ 'ఊ అంటావా..' వీడియో సాంగ్ ని కూడా యూట్యూబ్ లో రిలీజ్ చేశారు. థియేటర్ లో చూపించని కొన్ని సమంత స్టెప్పులను ఇందులో జత చేశారు. ఈ నేపథ్యంలో 'ఊ అంటావా' పాట క్లిప్పింగ్స్ ను నెటిజన్స్ సోషల్ మీడియాలో వైరల్ చేసేస్తున్నారు. నిజానికి ఈ ఐటమ్ సాంగ్ విడుదలయినప్పుడు లిరిక్స్ అభ్యంతరకరంగా ఉన్నాయని.. సమంత వస్త్రధారణ - డ్యాన్స్ మీద నెగెటివ్ కామెంట్స్ చేశారు. ఇదే విషయం మీద దేవిశ్రీప్రసాద్ ను ప్రశ్నించగా.. కొందరు కారణం లేకుండా వివాదాలు సృష్టించడాన్ని అలవాటు చేసుకున్నారని అన్నారు. అందుకే వాటిని పట్టించుకోకుండా తన పని తాను చేసుకుపోతుంటానని.. ప్రేక్షకులకు ఈ పాట నచ్చకపోతే యూట్యూబ్ లో ఉన్న రికార్డులను బద్దలు కొట్టేది కాదని దేవిశ్రీ అభిప్రాయ పడ్డారు. ఇకపోతే 'పుష్ప' మూవీ ప్రమోషన్స్ లో భాగంగా సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారిన సంగతి తెలిసిందే. తన దృష్టిలో ఐటమ్ సాంగ్స్ అన్నీ భక్తి గీతాలే అని డీఎస్పీ చేసిన కామెంట్స్ పై హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. 'రింగ రింగా' 'ఊ అంటావా' వంటి స్పెషల్ సాంగ్స్ లో భక్తి సాహిత్యాన్ని చేర్చి ఆలపించడంపై అభ్యంతరం తెలిపారు. తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సంగీత దర్శకుడి మీద ఓ రేంజ్ లో ఫైర్ అయ్యారు. దేవీశ్రీ వ్యాఖ్యలు హిందూవుల మనోభావాలను దెబ్బతీసాయని.. వెంటనే యావత్ హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దేవిశ్రీ తన తప్పు తెలుసుకుని క్షమాపణలు చెప్పకుంటే.. తెలంగాణలోని హిందూ ప్రజలు చెప్పులతో స్వాగతం పలుకుతారని బీజేపీ ఎమ్మెల్యే హెచ్చరించారు.

# పాపం.. నిధి పాపని తమిళ హీరోతో లింక్ చేశారు..!



మున్నా మైఖేల్' అనే హిందీ సినిమాతో వెండితెరపై హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చిన నిధి అగర్వాల్.. 'సవ్యసాచి' చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైంది. 'ఇస్మార్ట్ శంకర్' సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుని దీంతో క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది నిధి. తెలుగు తమిళ భాషల్లో సినిమాలతో బిజీగా ఉన్న ఇస్మార్ట్ బ్యూటీ.. ప్రస్తుతం పవన్ కల్యాణ్ సరసన 'హరి హర వీరమల్లు' చిత్రంలో హీరోయిన్ గా నటిస్తోంది. అయితే ఇప్పుడు ఉన్నట్టుండి నిధి త్వరలో పెళ్లి పీటలెక్కబోతుందనే వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. తమిళ స్టార్ హీరో శింబుతో నిధి అగర్వాల్ ప్రేమాయణం సాగిస్తోందని.. త్వరలో వీళ్లిద్దరూ మూడు ముళ్ళ బంధంతో ఒకటి కాబోతున్నారని క్రేజీ రూమర్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. శింబు - నిధి కలిసి సుచింద్రన్ దర్శకత్వంలో 'ఈశ్వరన్' అనే సినిమాలో నటించిన సంగతి తెలిసిందే. ఈ మూవీ షూటింగ్ సమయంలోనే వీరి మధ్య ప్రేమ చిగురించిందని.. గతేడాది లాక్ డౌన్ టైంలో కొంతకాలం చెన్నైలోని శింబు ఇంట్లోనే నిధి ఉందని పుకార్లు వినిపిస్తున్నాయి. అంతేకాదు త్వరలోనే ఈ లవ్ బర్డ్స్ పెళ్లి చేసుకునేందుకు సిద్ధమవుతున్నారని కథనాలు వెలువడుతున్నాయి. అయితే శింబుతో నిధి అగర్వాల్ లవ్ లో పడిందనే వార్తలు విని ఇస్మార్ట్ బ్యూటీ ఫ్యాన్స్ అప్ సెట్ అవుతున్నారు. అది కూడా ఇప్పటికే రెండు మూడుసార్లు ప్రేమలో విఫలమై కోలీవుడ్ పే బాయ్ గా ముద్రపడిన శింబు తప్ప.. లింక్ చేయయడానికి మరో హీరో దొరకలేదా అని కామెంట్స్ చేస్తున్నారు. 'హరి హర వీరమల్లు' సినిమాతో స్టార్ హీరోయిన్ లిస్టులో చేరిపోతుందనే అక్కసుతో ఎవరో కావాలనే ఇలాంటి రూమర్స్ క్రియేట్ చేసారని ఆరోపిస్తున్నారు. మరి నిధి - శింబు ఎఫైర్ వార్తల్లో నిజమెంతో తెలియాలంటే ఇంకొన్నాళ్లు ఆగాల్సిందే.

# రాధే శ్యామ్ హిందీ ట్రైలర్ కి సెన్సేషనల్ రెస్పాన్స్.!





పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా హెగ్డే హీరోయిన్ గా నటించిన లేటెస్ట్ చిత్రం "రాధే శ్యామ్". దర్శకుడు రాధా కృష్ణ తెరకెక్కించిన ఈ మోస్ట్ అవైటెడ్ లవ్ స్టోరీ కోసం ఆడియెన్స్ ఎప్పుడు నుంచో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు కానీ కరోనా వల్ల మళ్ళీ ఈ సినిమా రిలీజ్ కి బ్రేక్ పడడం తప్పలేదు. అయితే ఆల్రెడీ ఈ సినిమా రిలీజ్ కి రెడీ అయ్యిపోయింది అని మేకర్స్ ట్రైలర్ ని ప్రీ రిలీజ్ ఫంక్షన్ కూడా చేసేసారు. కానీ ఫైనల్ గా మాత్రం రిలీజ్ ఆగక తప్పలేదు. అయితే ఈ సినిమాపై మన తెలుగులో ఆడియెన్స్ ఎంతలా ఎదురు చూస్తున్నారో బాలీవుడ్ ఆడియెన్స్ కూడా అంతకు మించిన స్థాయిలో ఎదురు చూస్తున్నారని ఆల్రెడీ ఈ సినిమా పాటలు, ట్రైలర్ రెస్పాన్స్ లతో ఒక క్లారిటీ వచ్చింది. మరి లేటెస్ట్ గా రాధే శ్యామ్ హిందీ ట్రైలర్ 1 మిలియన్ లైక్స్ అందుకొని మరో సెన్సేషనల్ మార్క్ ను అందుకుంది. దీనితో హిందీలో 1 మిలియన్ లైక్స్ కలిగిన మరో ట్రైలర్ గా ప్రభాస్ ఖాతాలో ఈ రికార్డు పడింది. దీనిని బట్టే ఈ సినిమా కోసం బాలీవుడ్ ఆడియెన్స్ రాధే శ్యామ్ కోసం ఏ రేంజ్ లో ఎదురు చూస్తున్నారో అర్థం చేసుకోవచ్చు.

# 'అఖండ' కు పోటీగా ఓటీటీలోకి వస్తోన్న 'శ్యామ్ సింగరాయ్'..!




నేచురల్ స్టార్ నాని హీరోగా యంగ్ డైరెక్టర్ రాహుల్ సంకృత్యాన్ తెరకెక్కించిన చిత్రం ''శ్యామ్ సింగరాయ్''. ఇందులో సాయి పల్లవి - కృతి శెట్టి హీరోయిన్లుగా నటించగా మడోన్నా సెబాస్టియన్ - రాహుల్ రవీంద్రన్ కీలక పాత్రలు పోషించారు. క్రిస్మస్ సందర్భంగా డిసెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా.. పాజిటివ్ టాక్ తో మంచి వసూళ్ళు రాబట్టింది. తెలుగు తమిళ కన్నడ మలయాళ భాషల్లో థియేటర్లలో సందడి చేసిన ఈ యాక్షన్ ఎంటర్టైనర్.. ఇప్పుడు ఓటీటీలో అలరించడానికి రెడీ అవుతోంది. 'శ్యామ్ సింగరాయ్' సినిమాకు సంబంధించిన డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్ ఫ్లిక్స్ భారీ రేటుకు కొనుగోలు చేసింది. అయితే ఓటీటీ దిగ్గజం ఈ సినిమా ప్రీమియర్స్ జనవరి 21న ప్రదర్శించబోతున్నట్లు సమాచారం. సంక్రాంతికి థియేట్రికల్ రన్ పూర్తైన తర్వాత ఈ చిత్రాన్ని ఓటీటీలో విడుదల చేయడానికి మేకర్స్ నిర్ణయించుకున్నారని తెలుస్తోంది. సాధారణంగా స్టార్ హీరోల సినిమాలు థియేట్రికల్ రిలీజ్ అయిన ఆరు వారాలకు డిజిటల్ వేదికల మీదకు వస్తుంటాయి. కానీ ఇప్పుడు 'పుష్ప' వంటి పెద్ద సినిమాలను మూడు వారాల కంటే ముందే ఓటీటీలో స్ట్రీమింగ్ చేశారు. ఈ క్రమంలో ''శ్యామ్ సింగరాయ్'' చిత్రాన్ని కూడా నెల తిరగక ముందే డిజిటల్ స్క్రీన్ మీదకు రాబోతోంది. నెట్ ఫ్లిక్స్ లో తెలుగుతో పాటుగా మిగతా దక్షిణాది భాషల్లో ఈ సినిమాని ప్రేక్షకులకు అందుబాటులో ఉంచుతారని సమాచారం. ఇకపోతే జనవరి 21న హాట్ స్టార్ ఓటీటీలో 'అఖండ' సినిమా ప్రీమియర్ గా రానుంది. దీనికి పోటీగా అదే రోజు 'శ్యామ్ సింగరాయ్' సినిమా నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కానుంది. 'వి' 'టక్ జగదీష్' వంటి రెండు బ్యాక్ టు బ్యాక్ చిత్రాలను డైరెక్ట్ ఓటీటీలో రిలీజ్ చేసిన నాని.. ఈసారి ఎన్ని అవతారాలు వచ్చినా థియేట్రికల్ రిలీజ్ చేయాలని ఫిక్స్ అయ్యారు. ఈ క్రమంలో థియేటర్లలో తీసుకొచ్చి నాలుగు వారాల్లో ఓటీటీలో వదలబోతున్నారు. మరి థియేటర్లలో ఆకట్టుకున్న ఈ సినిమా ఓటీటీలో ఎలాంటి ఆదరణ దక్కించుకుంటుందో చూడాలి. కాగా 'శ్యామ్ సింగరాయ్' చిత్రంలో నాని రెండు పాత్రల్లో అద్భుతమైన నటన కనబరిచారు. సత్యదేవ్ జంగా ఈ సినిమాకి కథ అందించగా.. మిక్కీ జె మేయర్ సంగీతం సమకూర్చారు. సాను జాన్ వర్గేష్ సినిమాటోగ్రఫీ అందించగా.. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనింగ్ చేశారు. నవీన్ నూలి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించారు.

# పుష్పరాజ్ ఫ్యావరెట్ స్టిల్ ఇదే



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన పుష్ప దిరైజ్ ఇటీవల విడుదలై ఎంతటి సంచలన విజయం సాధించిందో తెలిసిందే. బన్నీ కెరీర్ లో తొలి పాన్ ఇండియా సక్సెస్ ఇది. దీంతో బన్నీ రెట్టించిన ఉత్సాహంలో ఉన్నాడు. ఇక ఇందులో బన్నీ గందపు చెక్కల స్మగ్లర్ పుష్పరాజ్ పాత్రలో ఒదిగిపోయిన విధానం గురించి అయితే చెప్పాల్సిన పనిలేదు. చిత్తూరు మాండలీకంలో ..పుష్పరాజ్ మాస్ పాత్రకు ప్రాణ ప్రతిష్ట చేసాడు. అంత అద్భుంగా ఆ పాత్రలో నటించాడు. ఇక లుక్ పరంగా బన్నీని మాస్ రగ్గడ్ లుక్ లో చాలా చక్కగా డిజైన్ చేసారు. ఊర మాస్ పాత్ర ఆహార్యం బన్నీకి సరిగ్గా యాప్ట్ అయింది. బన్నీ ఆహార్యం చూసిన తర్వాత ఆ పాత్రకు తాను తప్ప ఇంకెవ్వరు న్యాయం చేయరేమో అనిపించింది. ఆ ఆహార్యం.. నటన పుష్ప రాజ్ పాత్రని ఆ రేంజ్ లో నిలబెట్టాయి. ఇందులో బన్నీకి సంబంధించిన ప్రతీ స్టిల్ ఎంతో మాసివ్ లుక్ లో ఆకట్టుకుంది. పుష్ప రాజ్ గా బన్నీని మెచ్చని...నచ్చని వారు? అంటూ ఎవరూ ఉండదరు. మరి బన్నీకి సినిమాలో బాగా నచ్చిన స్టిల్ ఏది? అంటే ఓ ఫోటోని ఇన్ స్టా వేదికగా షేర్ చేసి ఇదే నా అభిమాన స్టిల్ అని చెప్పకనే చెప్పారు. ఈ స్టిల్ లో బన్నీ నోట్లో బీడీ పెట్టుకుని తాగుతున్నాడు. గుబురుగా పెరిగిన కర్లీ హెయిర్..ముఖంపై..షర్ట్ పై దట్టమైన మట్టి తో మాస్ లుక్ లో ఆకట్టుకుంటున్నాడు. ఈ ఫోటో బన్నీకి ఫ్యావరెట్ పిక్ అని తెలిపారు. ఇంకా పుష్ప రెండవ భాగం కూడా ఉంది. మార్చిలో ఆ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో బన్నీ ఇంకెత మాస్ గా చూపిస్తారు? అన్నది తెలియాలి. అయితే పుష్పరాజ్ ని రెండవ భాగంలో ధనవంతుడిగా చూపించడాని ఆ ఆస్కారం. గందపు దుంగల సిండికేట్ వ్యవహారం హెడ్ బాధ్యతల్ని పుష్పరాజ్ కే అప్పగించారు. దీంతో మంగళం శ్రీను సహా కొన్ని పాత్రల వెయిట్ తగ్గింది. క్లైమాక్స్ లో పోలీస్ ఆఫీసర్ పాత్ర పోషించిన ఫహద్ పాజిల్ పాత్రతోనే ముగించారు. రెండవ భాగం ఈ రెండు పాత్రల మధ్య తగ్గాఫ్ వార్ నడుస్తుందని అంచనా వేస్తున్నారు.


"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989